WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 78
ఆదివారం
23.11. 2024

# రెండు రాష్ట్రాల్లోనూ యధాతథం

## మహారాష్ట్రలో ఎన్డీయే.. జార్ఖండ్‌లో ఇండియా..





- మహారాష్ట్రలో మహాయుతి కూటమిదే అధికారం
- జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిన హేమంత్ సోరెన్
- జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు

**న్యూఢిల్లీ, నవంబర్ 23 :** మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది. మహారాష్ట్రలోని నాగ్‌పుర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ

మిగతా 3 లో

## ఏ ఎన్నికలు జరిగినా బీజేపీదే హవా

- మోదీ నాయకత్వానికి మహారాష్ట్ర ప్రజలు అండగా నిలిచారు
- విద్వేషప్రచారాలు పని చేయలేదు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

02



## ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి

- యూపి ఘటనతో అప్రమత్తం అయిన ప్రభుత్వం
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చిన దామోదర

03






## ఫార్మా సిటీ కాదు..
# ఇండస్ట్రియల్ కారిడార్

- యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యం
- కొడంగల్‌అభివృద్ధికి ప్రణాళికలు
- సొంత ప్రజల ప్రయోజనం కోసమే ఇవన్నీ
- వామపక్ష నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 23 :** కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో యువత, మహిళ లకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రతిపాదించినట్టు చెప్పారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్ల ఘటనపై సీపీఐ, సీపీఎం, ఎంసీపీఐ(యూ), ఆర్ఎస్పీ, సీపీఐ (ఎంఎల్) తదితర పార్టీల నా యకుల ప్రతినిధి బృందం సచివాలయంలో సీఎంను కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

మిగతా 3 లో



## అవగాహన కలిగించేలా రైతుల సదస్సు

రైతులంతా తరలి వచ్చేలా చూడాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

03

## హైదరాబాద్ తాగునీటి అవసరాలపై దృష్టి

కార్యాచరణ రూపొందించాలని ఆదేశం

## మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను తిప్పికొట్టారు

- తెలంగాణలోనూ వ్యతిరేకత వస్తోంది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి

02





## ఒకే రోజు గ్రూప్-2, ఆర్ఆర్బీ పరీక్షలు

- గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్

03



## రైతుల పక్షాన పోరాడితే జైలుకు..


- మహేందర్ రెడ్డికి కేటీఆర్ పరామర్శ
- రేవంత్ తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని వ్యాఖ్య
- మహారాష్ట్రలో రేవంత్ పప్పులు ఉడకలేదు

02

## కేటీఆర్‌పై క్రిమినల్ పిటిషన్

- దాఖలు చేసిన రేవంత్‌రెడ్డి బావమరిది సృజన్‌రెడ్డి
- అమృత్ స్కీం టెండర్లపై తప్పుడు ఆరోపణలపై..

03



## తెలంగాణలో త్వరలో రిక్రూట్‌మెంట్ ర్యాలీ

02



## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్

రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ : సీఎండీ

02

# బంగాళాఖాతంలో అల్పపీడనం

- తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు

**అమరావతి, నవంబర్ 23 :** దక్షిణ అండమాన్ సమీపంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. రెండు రోజుల్లో అది

మిగతా 3 లో



# రైతుల పక్షాన పోరాటానికి జైలు

- పట్నం మహేందర్ రెడ్డికి కెటిఆర్ పరామర్శ
- రేవంత్ తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని వ్యాఖ్య

**హైదరాబాద్, నవంబర్ 23 :** బలహీనవర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జైల్లో గడపాల్సి వస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చర్లపల్లి జైలులో ఉన్న నరేందర్‌రెడ్డితో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. '30 మంది అమాయక రైతులను జైల్లో పెట్టారు.. వాళ్ల కోసం పోరాటం చేయండి. ఫార్మా విలేజ్‌ను ప్రజలపై రుద్దుతున్నారని.. అక్కడి పేదల పక్షాన పోరాడాలని ములాఖత్ సందర్భంగా పట్నం నరేందర్‌రెడ్డి చెప్పారు. భూములు ఇవ్వం అన్నందుకు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్టు అరాచకాలు చేస్తున్నారు. కొడంగల్‌లో సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి.. కాంగ్రెస్ పాలనలో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన ఇంటికి అడ్డంగా గోడ కట్టి దారి లేకుండా చేస్తే అవమానం భరించలేక క్షోభతో బలవన్మరణానికి పాల్పడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి చక్రవర్తి, నియంత కాదు. సొంత నియోజకవర్గమైతే అదేమైనా మీ సామ్రాజ్యమా ?నాడు శిశుపాలుని పాపాలు లెక్క పెట్టినట్టు.. నేడు రేవంత్ పాపాలను ప్రజలు లెక్క పెడుతున్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరిట దౌర్జన్యాలు చేస్తున్నారు. తమ భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకుంటే ఇవ్వబోమన్న ఒకే ఒక్క మాటకి.. 30 మందికి పైగా రైతులు జైళ్లలో మగ్గుతున్నారు. వారి కుటుంబాలకు మేం ఒక్కటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదు.. మీ వెనక కేసీఆర్ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది. రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేకుండా గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## మహారాష్ట్రలో రేవంత్ పప్పులు ఉడకలేదు

దేశ భవిష్యత్‌కు ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులనే విషయం మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఫలితాలతో తేలిపోయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని కాంగ్రెస్ దేశంలో ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తోందని ఆక్షేపించారు. ఈ మేరకు భారాస సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.'కాంగ్రెస్ చేతగానీ, అసమర్థత కారణంగానే భాజపా మనుగడ కొనసాగుతోంది. ప్రాంతీయ పార్టీల కృషిని విస్మరిస్తూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, భాజపాలు సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఘోర ఓటమి నుంచి కాంగ్రెస్‌ను కాపాడలేకపోయింది. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలనే కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు.. భాజపా తక్కువ కాదు'అని కేటీఆర్ పేర్కొన్నారు.

# మోడీకి అండగా మహారాష్ట్ర : కిషన్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్23 :** ఏ ఎన్నిక జరిగినా బీజేపీదే విజయమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ నాయకత్వానికి అండగా నిలిచినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమి విద్వేషాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎంవీఏ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు కిషన్ రెడ్డి. మహరాష్ట్ర ప్రజలు వారసత్వం చూడలేదన్నారు మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి ఓట్లు, సీట్లు భారీగా పెరిగాయన్నారు కిషన్ రెడ్డి. శరద్ పవార్ శకం ముగిసిందన్నారు. కాంగ్రెస్ కులం,మతం పేరుతో ప్రచారం చేసిందని.. మహారాష్ట్ర, జార్కండ్ లో కలిపి కాంగ్రెస్ కు 30 సీట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు.ఒఓక్ష ఖీఇంఆ । మహారాష్ట్రలో సీఎం ఈవీఎం కుట్ర అంటూ కాంగ్రెస్ కూటమి నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు కిషన్ రెడ్డి. సంజయ్ రౌత్ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఓడిపోయినప్పుడు ఈవీఎంలపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. కర్ణాటక, జార్ఖండ్, తెలంగాణలో గెలిచినప్పుడు ఈవీఎంలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ మూడు రాష్ట్రాలకే పరిమితమైందన్నారు.

# మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను తిప్పికొట్టారు

### తెలంగాణలోనూ వ్యతిరేకత వస్తోంది: బండి



**కరీంనగర్, నవంబర్ 23 :** తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల విసుగు చెందారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగల్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలే కూలుస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

# తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు

### మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై హరీశ్ రావు



**హైదరాబాద్, నవంబర్ 23 :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై ఎక్స్ వేదికగా హరీశ్ రావు తొలిసారి స్పందించారు. తెలంగాణ ప్రజలు ముంబయి, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తున్నారని, కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్రలో ప్రచా రం అయ్యాయని హరీశ్ రావు అన్నారు. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న తెలం గాణ వాసులు కాంగ్రెస్ అబద్ధపు హామీలపై అక్కడ ప్రచారం చేశారని చెప్పా రు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసిందని హరీశ్ రావు చెప్పుకొచ్చారు.ఐదు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీని ఆ రాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసాల ను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని ఈ ఎన్నికల ద్వారా తేలిందని మాజీ మంత్రి అన్నారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని హరీశ్ రావు అన్నారు. ఇక్కడ పథకాలు అమలు చేయకుండా మహారాష్ట్రలో రూ.3వేలు ఇస్తామనడాన్ని ఆ రాష్ట్ర ప్రజలు గమనించారని ఆయన చెప్పుకొచ్చారు. రైతు భరోసా ఎగ్గొట్టారని, ఆసరా ఫించన్లను సైతం పక్కన పెట్టేశారని ఆయన చెప్పారు. రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటి అంశాలను మహా ప్రజలు గమనించారని ఆయన తెలిపారు. ఈ అంశాలన్నీ మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్‌పై తీవ్ర ప్రభావం చూపెట్టాయని హరీశ్ రావు అన్నారు. అలాగే జార్ఖండ్ ఎన్నికలపైనా మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై బీజేపీ పార్టీ అక్రమ కేసులు పెట్టిందని, ఆయన్ని అరెస్టు చేసిందని హరీశ్ రావు మండిపడ్డారు. అలాగే హేమంత్ సోరెన్ పార్టీని సైతం చీల్చేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. దీన్ని గమనించిన జార్ఖండ్ ప్రజలు ఎన్నికల్లో బీజేపీని ఓడించారని ఆయన చెప్పారు. బీజేపీ కక్షసాధింపు విధానాలని ప్రజలు హర్షించడం లేదని తేలిపోయిందని అన్నారు. విజయం సాధించిన హేమంత్ సోరెన్‌కు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు హరీశ్ రావు చెప్పారు.



# రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు దారుణం

### నిమ్స్‌లో గిరిజన విద్యార్థికి కవిత పరామర్శ

**హైదరాబాద్,నవంబర్23 :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలల పరిస్థితిపై సమీక్షించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులు ధర్నా చేస్తున్నా ప్రభుత్వం పట్టించు కోకపోవడం దారుణమన్నారు. 11 నెలల్లోనే 42 మంది విద్యార్థులు మృతి చెందడం బాధాకరమన్నారు. శైలజ పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యార్థుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ (ఐనుభ్గీ÷జీ ఐబరలిజీస)ఆరోపించారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాగా చదువుకొని తన భవిష్యత్తు తీర్చి దిద్దుకుదామని ఎన్నో కలలు కన్న అభం శుభం తెలియని అమ్మాయి ఫుడ్ పాయిజన్‌తో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడటం విచారకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం ఖరీదు 42 మంది విద్యార్థుల ప్రాణాలని మండిపడ్డారు. హాస్టళ్లలో పురుగులన్నం తినలేక విద్యార్థులు ఆకలితో అలమటించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అంతేకాదు టీచర్లు కావాలంటూ విద్యార్థులు రో÷–డడెక్కినా కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయారని మండిపడ్డారు. శైలజకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

# 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి

### రేవంత్ రెడ్డిది మిడిల్ క్లాస్ మెంటాలిటీ

### టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ప్రశంసలు



**హైదరాబాద్,నవంబర్23 :** ఇండియాలోని 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి అంటూ టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ప్రశంసలు కురిపించారు. ఓ టీవీ ఇంటర్వ్యూలో బండ్ల మాట్లాడుతూ ఆయనది ఈరోజుకు కూడా మిడిల్ క్లాస్ మెంటాలిటీ అని చెప్పారు. ముఖ్యమంత్రిని అనే అహంభావం అస్సలు లేదని అన్నారు. ఇదివరకు ఉన్న సీఎంను కలవాలంటే ఎంత కష్టం ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. పదేళ్లపాటూ మంత్రులనే కలవలేదని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉన్న బ్యూటీ వాళ్ల కుటుంబమే అని కొనియాడారు. ఎవరని అయినా రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకుని పేరు పెట్టి పిలుస్తారని చెప్పారు. ఇదిలా ఉంటే బండ్ల గణేష్ నిర్మాతగా, నటుడుగా ఎంతో పేరు సంపాదించుకున్నారు. మొదట కమిడియన్ గా కెరీర్ ప్రారంభించినప్పటికీ ఆ తరవాత నిర్మాతగా ఎంట్రీ ఇచ్చారు. తీన్ మార్ సినిమాకు నిర్మాతగా చేయగా ఆ సినిమా నష్టాలను తెచ్చిపెట్టింది. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా పవన్ కల్యాణ్ తో గబ్బర్ సింగ్ సినిమాను నిర్మించారు. ఈ సినిమాతోనే బండ్లకు నిర్మాతగా గుర్తింపు వచ్చింది. ఆ తరవాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయినప్పటికీ సినిమాలను నిర్మిస్తున్నారు. కేవలం సినిమాలే కాకుండా బండ్ల రాజకీయాల్లోకి సైతం ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ నుండి ఆయన ఎమ్మెల్యే టికెట్ కూడా ఆశించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. కానీ టికెట్ దక్కకపోయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీకి సేవలందిస్తున్నారు. ఇక గతంలో చాలా సార్లు తనకు రేవంత్ రెడ్డి అంటే అభిమానం అని చెప్పగా మరోసారి ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపించారు.

# జానీ మాస్టర్ బెయిల్ రద్దు పిటిషన్ కొట్టివేత



**హైదరాబాద్,నవంబర్23 :** లైంగింక వేధింపుల కేసులో అరెస్ట్ అయిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారన్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఆయన బెయిల్‌ను రద్దు చేయాలంటే సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం కొట్టేసింది. ఈ సందర్భంగా సుప్రీం పలు కీలక వ్యాఖ్యలు చేసింది..సుప్రీం కోర్ట్ ఊరటనిచ్చింది. లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయిన జానీ మాస్టర్‌కు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలన్న అంశంపై సుప్రీం కీలక నిర్ణయం తీసుకుంది. జానీ మాస్టర్ బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టేసింది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేశారు.తనను లైంగికంగా వేధించారంటూ తోటి మహిళా కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేయగా ఆయన బెయిల్ మీద బయటకు వచ్చారు. 37 రోజుల పాటు జైల్లో ఉన్న జానీ మాస్టర్‌కు రంగారెడ్డి జిల్లా కోర్టు అక్టోబర్ 24వ తేదీన బెయిల్‌ను అందించారు. అయితే తాజాగా బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆ కేసులోని ఫిర్యాదుదారు దాఖలు చేసిన పిటిషన్ శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. ఈ విషయమై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ సతీష్‌చంద్ర మిశ్రలతో కూడిన ధర్మాసనం దాన్ని డిస్మిస్ చేసింది. ఇదిలా ఉంటే లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న తర్వాత తొలిసారి జానీ మాస్టర్ ఇటీవల పబ్లిక్‌గా మాట్లాడారు. జబర్దస్త్ రాకేష్ నటించిన 'కేసీఆర్' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హాజరైన జానీ మాస్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇటీవల కొన్ని కొన్ని సంఘటనలు జరిగాయి.. ఇలా జరిగినప్పుడు బయటకు ఎవ్వరూ రారు.. నన్ను నమ్మిన ప్రతీ ఒక్కరికీ.. ఇంట్లో బిడ్డలా అనుకుని ఆశీర్వదించిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మీరు పెట్టుకున్న నమ్మకం ఎక్కడికి పోదు.. త్వరలోనే అన్నీ తెలుస్తాయ్' అని ఎమోషన్ అయ్యారు.

# యువతకు అద్భుతం అవకాశం

### తెలంగాణలో త్వరలో రిక్రూట్ మెంట్ ర్యాలీ

**హైదరాబాద్,నవంబర్23 :** సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనుకునే యువతకు అద్భుతం అవకాశం.. అలాంటి వారి కోసం తెలంగాణలో త్వరలో రిక్రూట్ మెంట్ ర్యాలీ జరగనుంది. తెలంగాణలోని 33 జిల్లాల నుండి సైన్యంలోకి అభ్యర్థులను అగ్నివీరులుగా చేర్చుకొవడానికి ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహించనుంది.. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనుకునే యువతకు అద్భుతం అవకాశం.. అలాంటి వారి కోసం తెలంగాణలో త్వరలో రిక్రూట్ మెంట్ ర్యాలీ జరగనుంది. తెలంగాణలోని 33 జిల్లాల నుండి సైన్యంలోకి అభ్యర్థులను అగ్నివీరులుగా చేర్చుకొవడానికి ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహించనుంది.. 08 డిసెంబర్ 2024 నుంచి 16 డిసెంబర్ 2024 వరకు రంగారెడ్డి జిల్లాలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియం (గచ్చిబౌలి స్టేడియం) లో తెలంగాణ అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ 2024 జరగనుంది.. తెలంగాణ లోని 33 జిల్లాలైన ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కుమురంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మెదక్, మంచిర్యాల, మేడ్చల్–మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి అభ్యర్థులకు అగ్నివీర్ జనరల్ డూటి, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్ / స్టోర్ కీపర్ అగ్నివీర్ ట్రేడ్స్ మెన్ 10%ష్ట్ర% ఉత్తీర్ణత, అగ్నివీర్ ట్రేడ్స్ మెన్ 8%ష్ట్ర% ఉత్తీర్ణత కేటగిరీలకు ర్యాలీ నిర్వహించనున్నారు.మహిళా మిలిటరీ పోలీస్ (%ఔపీూ%) అభ్యర్థులకు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు కేంద్ర పాలిత ప్రాంతం, పుదుచ్చేరి (కరైకల్ %–% యానాం) నుంచి మహిళా మిలిటరీ పోలీస్ (%ఔపీూ%) అభ్యర్థులు, ఫిబ్రవరి 12, 2024 నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం ర్యాలీ సైట్ కి అన్ని డాక్యుమెంట్ లను తీసుకురావాలని ఆర్మీ అధికారులు ప్రకటనలో తెలిపారు.రిక్రూట్ మెంట్ ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, ఫెయిర్, పారదర్శకంగా ఉంటుంది. ఎవరైనా ఉత్తర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోవడానికి సహాయం చేయగలమని క్లెయిమ్ చేసే మోసపూరిత ట్వీట్లు / మోసగాళ్ల నుంచి అభ్యర్తులు జాగ్రత్త వహించాలి. రిక్రూట్ మెంట్ కార్యాలయం (టెలి నంబర్ 040–27740059, 27740205) నుంచి అన్ని రిక్రూట్ మెంట్ సంబంధిత సందేహాలను అడిగి తెలుసుకోవచ్చు..

# రూ.18.27కోట్ల దీపావళి బోనస్

### సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్

### ఈ నెల 27న ఖాతాల్లో జమ : సీఎండీ

**హైదరాబాద్,నవంబర్23 :** సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు సంబంధించి పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ (దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఆయా కార్మికుల ఖాతాల్లో దీపావళి బోనస్ జమవుతుందని సీఎండీ ఒక ప్రకటనలో వెల్లడించారు. దాదాపు 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.93,750 చొప్పున మొత్తంగా రూ.18.27కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న రిటైర్డ్ కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

# మహాయుతి కూటమి'కి నరేంద్ర మోదీ అభినందనలు

**న్యూఢిల్లీ,నవంబర్23 :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన 'మహాయుతి కూటమి'కి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఇది అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రజలు అందించిన విజయమని అభివర్ణించా రు. ఐక్యంగా మరిన్న విజయతీరాలను సాధించాలని అభిలషించారు. 'ఇది అభివృద్ధి విజయం. సుపరిపాలన సాధించిన గెలుపు. సమష్టిగా ఉంటే మనం మరింత ఎత్తుకు ఎదుగుతాం. ఎన్డీయేకు ఇంత చారిత్రిక విజయం అందించిన మహారాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా య-ువతకు, మహిళలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మహారాష్ట్ర ప్రగతికి అహరహం పాటుపడతామని ప్రజలకు బీజేపీ కూటమి హామీ ఇస్తోంది. జై మహారాష్ట్ర' అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# అమృత్ టెండర్లపై తప్పుడు ఆరోపణలు

**కెటిఆర్‌పై క్రిమినల్ పిటిషన్ వేసిన సృజన్ రెడ్డి**

హైదరాబాద్, నవంబర్23 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలైంది. కేటీఆర్‌పై వ్యాపారవేత్త సూదిని సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్ ÷ల్ చేశారు. అమృత్ టెండర్లపై నిరాధారమైన ఆరోపణలు చేస్తుండడంతో తాను కోర్టుకెక్కినట్లు సృజన్ రెడ్డి తెలిపారు. అమృత్ టెండర్ల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా ఎమ్మెల్యే కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ సృజన్ రెడ్డి పిటిషన్ వేశారు. 2011లో శోధ కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభమయ్యిందని, ఆ కంపెనీకి ఎండీగా కందాల దీప్తిరెడ్డి వ్యవరిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ సంస్థలో తనకు ఎటువంటి షేర్లు లేవని చెప్పారు. కనీసం తాను కంపెనీ డైరెక్టర్ కూడా కాదని స్పష్టం చేశారు. అయితే శోధ కన్‌స్ట్రక్షన్స్‌తో తనను లింక్ చేస్తూ కేటీఆర్ అందర్నీ తప్పుదారి పట్టిస్తున్నారంటూ సృజన్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. అమృత్-2లో ప్యాకేజీ-1 కాంట్రాక్ట్‌ను ఏఎమ్ఆర్-శోధ-ఐహెచ్‌పీ జాయింట్ వెంచర్ కింద దక్కించుకున్నారని ఆయన తెలిపారు.

# ఒకే రోజు గ్రూప్-2, ఆర్ఆర్బీ పరీక్షలు

**గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్**



**హైదరాబాద్,నవంబర్23 :** తెలంగాణ గ్రూప్-2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే గ్రూప్-2 సర్వీస్ పరీక్ష తేదీనే రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు పరీక్ష నిర్వహిస్తోంది. ఆర్ఆర్బీ జూనియర్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి డిసెంబర్ 16న పరీక్ష నిర్వహించనున్నారు. అయ-ంతే ఒకే రోజు రెండు పరీక్షలు ఉండడంతో ఏ పరీక్షకు హాజరవ్వాలో అని అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రూప్-2, ఆర్ఆర్బీ జేఈ రెండు పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఉన్నారు. ఈ నేపథ్యంలో రెండు పరీక్షలలో ఒకటి వదులుకోవాల్సి వస్తోందని అభ్యర్థులు వాపోతున్నారు. రెండు పరీక్షల్లో ఏదోకటి వాయిదా వేయాలని రైల్వే శాఖతో పాటు టీజీపీఎస్సీని కోరుతున్నారు.టీజీపీఎస్సీ గ్రూప్-2 పోస్టుల భర్తీకి వచ్చే నెల 15,16 తేదీల్లో రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు షెడ్యూల్ విడుదల చేసింది. గ్రూప్-2 పరీక్షలకు డిసెంబర్ 9న హాల్ టికెట్లు వెబ్?సైట్?లో అందుబాటులో ఉంచనున్నారు. గ్రూప్-2 పరీక్ష పూర్తి టైమ్ టేబుల్, సూచనలను టీజీపీఎస్సీ వెబ్?సైట్?లో ఉంచింది. గ్రూప్-2 పేపర్-1 ను డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 నిర్వహిస్తారు. డిసెంబరు 16వ తేదీ పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు. అభ్యర్థులకు హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించాలని టీజీపీఎస్సీ తెలిపింది.

**'గ్రూప్-2' టైంటేబుల్..**

**పేపర్-1:** జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్
**పేపర్-2:** హిస్టరీ, పాలిటీ, సొసైటీ
**పేపర్-3:** ఎకానమీ, డెవలప్మెంట్ పేపర్లు
**పేపర్-4:** తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఏర్పాటు

# తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

**మరో 26 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు**

**హైదరాబాద్,నవంబర్23 :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా.. మరో 26 నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేసింది. ప్రిన్సిపల్ సెక్రెటరీ బీ.వెంకటేశం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. బోధన్, పెద్దపల్లి, డోర్నకల్, సత్తుపల్లి, వైరా, కోదాడ, కొత్తగూడెం, నకిరేకల్, నాగార్జున సాగర్, తాండూరు, మక్తల్, రామగుండం, నారాయణ్ పేట, జుక్కల్, చొప్పదండి, కల్వకుర్తి, నిజామాబాద్ రూరల్, వనపర్తి, చేవేళ్ల, జగిత్యాల, వికారాబాద్, గద్వాల, ధర్మపురి, మెదక్, మేడ్చల్, ఆర్మూరు నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు అయ్యాయి. అక్టోబర్ 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అదే రోజు మొదటి విడతలో మంజూరైన 28 ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు శంకుస్థాపన చేశారు. ఇప్పటికే వీటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5వేల కోట్లు కేటాయించగా.. ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ.26 కోట్లు ఖర్చు చేయనున్నారు.తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో.. ఒక్కో దాంట్లో 2,560 మంది విద్యార్థులు 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదువుకోనున్నారు. వీటిల్లో వేర్వేరు బ్లాక్‌లు ఉ ంటాయి. ప్రతి స్కూల్లో 30 మంది చొప్పున 120 మంది టీచర్లు పనిచేస్తారు. లైబ్రరీలో 5 వేల పుస్తకాలు, కంప్యూటర్ సెంటర్‌లో 60 కంప్యూటర్లు ఉంటాయి. అన్ని తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు ఉంటాయి. ఈ ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు నిర్మించే ప్రాంతాల్లో 25 ఏళ్ల కిందటి నుంచి అక్కడి ఉష్ణోగ్రతలు, వర్షపాతం, చలి, వేడిగాలుల తీవ్రత తదితర వాతావరణ అంశాల్ని ఆర్కిటెక్ సంస్థ పరిగణనలోకి తీసుకుంది. వాతావరణ అనుకూల భవనాలను డిజైన్ చేసింది. ప్రతి డార్మిటరీ గదిలో 10 బెడ్‌లు, రెండు బాత్‌రూములు ఉండేలా ప్రణాళిక రూపొందించారు.ప్రతి క్యాంపస్‌లో తరగతి గదులు, ల్యాబొరేటరీలు కాకుండా.. కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్పోర్ట్స్, క్రికెట్, ఫుట్‌బాల్ మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులు, ఔట్‌డోర్ జిమ్, థియేటర్, ల్యాండ్‌స్కేప్ కోర్టులు వంటి అధునాతన సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి విడతలో కొడంగల్, హుస్నాబాద్, హుజూర్‌నగర్, ములుగు, ఖమ్మం, కొల్లాపూర్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, అచ్చంపేట, తిరుమలగిరి, మధిర, నల్గొండ, మంథని, పాలేరు, వరంగల్, అందోలు, భూపాలపల్లి, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఈ స్కూల్స్ నిర్మించనున్నారు.

# రెండు రాష్ట్రాల్లోనూ అధికారం యధాతథం

మొదటి పేజీ తరువాయి

అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈసారి కూడా జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉ ద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉపముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు. ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేక్‌పడింది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరఫున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్‌విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఒప÷ూజ 53 మంది అభ్యర్థులను ప్రకటించింది.

# అవగాహన కలిగించేలా రైతుల సదస్సు



**హైదరాబాద్,నవంబర్23 :** రైతు లందరూ మహబూబ్‌న గర్లో ఏర్పాటు చేసే సదస్సులో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సభను విజయ వంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మహబూబ్ నగర్ రైతుల సభను బహిరంగ సభలా కాకుండా.. రైతులకు అవగాహన కల్పించే సదస్సుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న మహబూబ్‌నగర్‌లో జరుగనున్న రైతుసదస్సుపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ముఖ్యమంత్రితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులు, మెళకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖల అధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాట్లు చేయాలని సూచించారు. వర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగపడేందుకు అందుబాటులోకి వచ్చిన వివిధ కంపెనీ వినూత్న ఉత్పాదనలన్నీ ఇక్కడ స్టాళ్లల్లో ఉంచాలని సీఎం సూచించారు. అధునాతన పరికరాలు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్లు.. అన్నింటినీ అక్కడ ప్రయోగాత్మక ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రైతులందరూ 30న జరిగే సభకు అప్పటికప్పుడు వచ్చి వెళ్లే విధంగా కాకుండా రైతులకు అవగాహన కల్పించేలా మూడు రోజుల పాటు మహబూబ్ నగర్ రైతు సదస్సు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. 28వ తేదీ నుంచే ఈ స్టాళ్లను అందుబాటులో ఉ ంచాలని చెప్పారు. దీంతో రాష్ట్రంలోని రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం 23 లక్షల మంది రైతులకు ఇప్పటికే రూ.2 లక్షల రుణమాఫీ జరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. సీఎంవో స్పెషల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ కాదు.. ఇండస్ట్రియల్ కారిడార్

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదన్న విషయాన్ని గుర్తుచేశారు. కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని, సొంత నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలన్నదే తన సంకల్పమని చెప్పారు. సొంత నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం చేయడమే తప్ప ఎవరికీ నష్టం కలిగించడం లేదని చెప్పారు. ఉపాధికి అవకాశాలు పెంచే దిశగా ఇండస్ట్రియల్ కారిడార్‌లో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. భూ సేకరణ విషయంలో పరిహారం పెంచాలన్న అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. సీపీఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డితో పాటు ఇతర నాయకులు సీఎంని కలిసిన వారిలో ఉన్నారు.

# హైదరాబాద్ తాగునీటి అవసరాలపై దృష్టి

**హైదరాబాద్, నవంబర్ 23 :** హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీ ల గోదావరి జలాల తరలింపు పైన ముఖ్యమంత్రి సమీక్షించారు.. తన నివాసంలో జలమండలి, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి తరలింపు పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది, నీటి లభ్యత పైన పూర్తి అధ్యయనం చేయాలని సూచన..చేశారు. వచ్చే నెల 1వ తేదీ వరకు టెండర్లకు వెళ్లేలా కార్యచరణ రూపొందించాలన్న సీఎం అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సమీక్షలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సెక్రటరీ ప్రశాంత్ జె. పాటిల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి

హైదరాబాద్,నవంబర్23: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానాలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో ÷ర్ సేఫ్టీపై వెంటనే తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణపై ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీ అగ్నిప్రమాదంపై రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఆ ప్రమాదంలో 10మంది చిన్నారులు మృతిచెందడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజనర్సింహ అధికారులను అప్రమత్తం చేశారు. ఇలాంటి ఘటనలు తెలంగాణలో చోటు చేసుకోకుండా చూడాలని, అందుకు ముందుగానే అన్ని ఆస్పత్రుల్లో సేఫ్టీపై తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీల కోసం వెంటనే పది బృందాలను ఏర్పాటు చేయాలని సూచనలు జారీ చేశారు. తొలుత గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఎంజీఎం వంటి పెద్దపెద్ద ఆస్పత్రుల్లో తనిఖీలు చేసి నివేదికలు తనకు అందించాలని మంత్రి రాజనర్సింహ తెలిపారు. ప్రతీ ఆస్పత్రిలో ఫైర్ అలార్మ్, స్మోక్ డిటెక్టర్స్ ఉన్నాయా లేవా అనేది పరిశీలించాలని అధికారులకు మంత్రి చెప్పారు. ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదాలు సంభవించి మంటలు ఏర్పడితే ఆర్పే యంత్రాలు సరిపడా ఉన్నాయో, లేవో? చూడాలని.. వాటి తుది గడువు తేదీలను సైతం చెక్ చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే మంటలు ఆర్పే యంత్రాల వినియోగంపై ఆస్పత్రి సిబ్బంది, సెక్యూరిటీకి శిక్షణ ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్య కేంద్రాల్లో పవర్ సప్లై సిస్టమ్‌ను సైతం పరిశీలించాలని సూచించారు. ఆస్పత్రి భవనంలో పాత ఎలక్ట్రిక్ వైర్లు ఉంటే వాటి స్థానంలో నాణ్యమైన కొత్త కేబుల్స్ ఏర్పాటు చేయాలని మంత్రి సుస్పష్ట ఆదేశాలు జారీ చేశారు. రోవైపు ÷ర్ సేఫ్టీ, షార్ట్ సర్క్యూట్‌కు సంబంధించి చేయాల్సిన, చేయకూడని పనుల గురించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. సమీపంలోని అగ్నిమాపక శాఖ సిబ్బందితో ఆస్పత్రి అధికారులు సంబంధాలు కలగి ఉండాలని తెలిపారు. ఆస్పత్రి భవనాల్లో తరచుగా ÷ర్ సేఫ్టీ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని అధికారులకు రాజనర్సింహ చెప్పారు. అగ్నిప్రమాదాలు సంభవిస్తే సురక్షితంగా బయటకు వచ్చేందుకు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

మొదటి పేజీ తరువాయి

వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. నేటి నుంచి ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. రాయలసీమలో భారీ వర్షాలు కురవొచ్చని తెలిపింది. ఈ అల్పపీడనం తుఫాన్‌గా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తర్వాత తీవ్ర వాయుగుండంగా బలహీనపడి, 27 నాటికి తమిళనాడు లేదా ఏపీలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక.. అల్పపీడనం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప, నంద్యాల, పశ్చిమ గోదావరి, పల్నాడు, కోనసీమ, అల్లూరి సీతారామరాజు , ఏలూరు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడనున్నాయి. ఇక తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. హైదరాబాద్‌లో రాత్రి పూట చలి మరింతగా పెరగనుంది. అయితే, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. పశ్చిమ-వాయువ్య దిశగా పయనిస్తూ దక్షిణ బంగాళాఖాతంలోని నవంబర్ 25న వాయుగుండం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.. వాయువ్య దిశగా కదులుతూ తదుపరి 2 రోజుల్లో తమిళనాడు-శ్రీలంక తీరాలు వైపు వెళ్లే అవకాశం ఉ ందని పేర్కొంది.. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమలో ఈరోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనావేసింది..

# ముమ్మరంగా కొనసాగుతోన్నకులగణన సర్వే

## జనగాం, ములుగు జిల్లాలలో వంద శాతం సర్వే పూర్తి

**హైదరాబాద్, నవంబర్ 23 :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది.. ఈ కులగణన సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వే లో మొత్తం 1,16,41,017 నివాసాలు గుర్తించగా, నిన్నటి వరకు 1,01,40,767 నివాసాలలో సర్వే పూర్తి చేసి 87.1 శాతం సాధించింది. జనగాం, ములుగు జిల్లాలలో ఇప్పటికే వంద శాతం సర్వే పూర్తయింది. మెదక్, నల్గొండ జిల్లాలో 99.9 శాతంతో పూర్తి కావొస్తుంది. మిగతా 23 జిల్లాలలో జోగులాంబ గద్వాల్, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, ఖమ్మం, నారాయణపేట, మహబూబాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వనపర్తి, సూర్యాపేట, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, నిర్మల్, వరంగల్, సిద్దిపేట 90 శాతం పైగా సర్వే పూర్తయింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హన్మకొండ జిల్లాలో కూడా 80 శాతానికి పైగా సర్వే పూ-ర్తయింది. అదేవిధంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 75.1 శాతం సర్వే పూర్తయింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ (జిహెచ్ఎంసీ) పరిధిలో కూడా సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. జిహెచ్ఎంసీ పరిధిలో 25,05,517 నివాసాలు సర్వే చేయాల్సి ఉండగా నేటివరకు 16,37,563 నివాసాలు సర్వే పూర్తిచేశారు.. ఇప్పటివరకు 65.4 శాతం పూర్తియినట్లు అధికారులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేలో మొదటినుంచి ఎన్నో అనుమానాలు విమర్శలు ఉ న్నా.. ఈ కార్యక్రమం సజావుగా సాగుతోంది. అయితే.. కొన్ని చోట్ల ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా ప్రైవేటు వ్యక్తులు కుటుంబాల వివరాలు సేకరిస్తున్నారని దీనివల్ల ప్రజల సమాచారంపై భద్రత ఎక్కడుందని ప్రచారం సాగింది. మరికొన్ని చోట్ల సమగ్ర కుటుంబ సర్వేకి సంబంధించిన పత్రాలు రోడ్డుమీద పడేసిన సంఘటనలు.. మరోచోట ఎన్యుమరేటర్లు ఫిల్ చేసిన అప్లికేషన్స్ రోడ్డు మీద పడిసిన ఘటనలు, దానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టాయి.. ఏదిఏమైనప్పటికీ ప్రభుత్వం అనుకున్నట్టు ఈనెలాఖరులోపు సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేసే దిశగా ప్రభుత్వం ఓ ప్రణాళికతో ముందుకు సాగుతోంది..

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్

# మహారాష్ట్రలో మహాయుతి జోరు

## తదుపరి సిఎం ఫడ్నవీస్ అంటూ ప్రచారం

## నేడు ముంబైకి కేంద్ర పరిశీలకులు



**ముంబయి, నవంబర్ 23 :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి జోరు చూపిస్తోంది. 288 అసెంబ్లీ స్థానాల్లో 200కు పైగా సీట్లలో భాజపా కూటమి ఆధిక్యంలో ఉంది. ఈ తరుణంలో మహారాష్ట్ర తదుపరి సీఎంపై చర్చ మొదలైంది. భాజపా నేత దేవేంద్ర ఫడణవీస్‌కే ముఖ్యమంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఫడణవీస్ మహారాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తారని భాజపా నేత ప్రవీణ్ ధరేకర్ వెల్లడించారు. అలాగే ఆయనతో మహారాష్ట్ర భాజపా అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్కులే భేటీ కానున్నారు. మరోవైపు కమలం పార్టీ అగ్రనాయకత్వం ఆదివారం ముంబయికి కేంద్ర పరిశీలకులను పంపనుందని తెలుస్తోంది. వారు కూటమి పార్టీలతో చర్చలు జరపనున్నారు. ఈనెల 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో గెలిచిన కూటమి 72 గంటల్లోగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాల్సి ఉంది. ఇదిలాఉంటే.. నాగ్‌ఫుర్ సౌత్‌వెస్ట్ నియోజకవర్గం నుంచి వెలువడుతోన్న ఫలితాల్లో ఈ మాజీ ముఖ్యమంత్రి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.మహాయుతిలోని భాజపా 149, శివసేన 81, ఎన్సీపీ 59 స్థానాల్లో పోటీ చేశాయి. విపక్ష ఎంవీఏలోని కాంగ్రెస్ 101, శివసేన (ఐటటరజీల) 95, ఎన్సీపీ (÷ూఖ) 86 సీట్లలో బరిలో దిగగా.. బీఎస్పీ 237 చోట్ల, ఎంఐఎం 17 స్థానాల్లో పోటీ చేశాయి. మహాయుతి తొలి విజయాన్ని దక్కించుకుంది. వడాలలో 59,764 ఓట్ల మెజార్టీతో భాజపా అభ్యర్థి కాళిదాస్ నీలకంఠ్ గెలుపొందారు.



# వయనాడ్‌లో ప్రియాంక భారీ విజయం

## తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి

## అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్ మెజార్టీ

## రికార్డె మెజార్టీపై సిఎం రేవంత్ హర్షం

**వయనాడ్, నవంబర్ 23 :** కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెల్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్య మైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది. వయనాడ్ ఉప ఎన్నికల్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో ప్రభంజనం సృష్టించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పేరిట నమోదైన మెజారిటీ రికార్డును ప్రియాంక బద్దలు కొట్టారు. శనివారం మధ్యాహ్నం వయనాడ్‌లో ప్రియాంక గాంధీ మెజారిటీ 3 లక్షల 77 వేల 517 ఓట్లు దాటింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీకి వయనాడ్‌లో 3,64,422 ఓట్ల మెజారిటీ దక్కింది. ఈ రికార్డును బద్దలు కొట్టి అన్న మెజారిటీ రికార్డును తిరగరాసిన చెల్లిగా ప్రియాంక గాంధీ నిలిచింది. అన్ని రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సమయానికి వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి 4 లక్షల మెజారిటీ దక్కొచ్చనే అంచనాలున్నాయి. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి ప్రజలు రికార్డు స్థాయిలో విజయాన్ని అందిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం రేవంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో తొలిసారిగా ప్రియాంక గాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు.

# భారీ ఆధిక్యంలో మహాయతి కూటమి

- మెజార్టీ వర్గానికే సిఎం దక్కాలని లేదు
- సిఎం ఏక్‌నాథ్ షిండే సంచలన వ్యాఖ్యలు
- అజిత్ పవార్ పేరుతోనూ పోస్టర్లు



**ముంబయి, నవంబర్23 :** మహారాష్ట్రలో బీజేపీ, శివసేన, ఎన్సీపీ కూటమి మహాయుతి కూటమి విజయ సంబరాల్లో ఉండగానే.. మహారాష్ట్ర సిట్టింగ్ సీఎం ఏక్ నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. మహాయుతి కూటమి నుంచి ముఖ్యమంత్రి ఎవరు అనే విషయంపై అప్పుడే చర్చలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే షిండే చేసిన వ్యాఖ్యలు కూటమిలో కలకలం రేపుతున్నాయి. సీట్లు ఎక్కువ వస్తే సీఎం కావాలని లేదని షిండే చేసిన వ్యాఖ్యలు కూటమిలో కాక రేపుతున్నాయి. కూటమి విజయంలో షిండేదే కీలక పాత్ర అని షిండే శివసేన వర్గం బల్లగుద్ది మరీ చెబుతోంది. సీట్లకు, సీఎం పదవికీ సంబంధం లేదని, సీఎం పదవిపై మిగతా పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన చేసిన వ్యాఖ్యలతో కూటమిలో దుమారం రేగింది. మళ్లీ సీఎం షిండేనే అంటూ ఒకపక్క శివసేనలోని ఆయన వర్గం సంబరాల్లో మునిగిపోయింది. షిండే లేకపోతే బీజేపీకి గెలుపు లేదని శివసేనలోని షిండే వర్గం గట్టిగా వాదిస్తోంది. మహాయతి ఏర్పాటులో షిండేదే కీ రోల్ అని తేల్చి చెబుతున్న పరిస్థితి. సీఎం పదవిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఏక్ నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలపై మరాఠా రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కూటమిలోని అన్ని పార్టీలు తమ పార్టీ నేతే సీఎం అంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఉంది. కూటమిలోని శివసేన (షిండే) అధికార ప్రతినిధి సంజయ్ షిర్సత్ మాట్లాడుతూ.. ఏక్‌నాథ్‌షిండే సీఎం అనే నినాదంతోనే ఎన్నికలను ఎదుర్కొన్నట్టు చెప్పారు. షిండేను చూసే మహారాష్ట్ర ప్రజలు మహాయుతి కూటమికి ఓట్లేశారని అన్నారు. మహారాష్ట్రకు మళ్లీ షిండే సీఎం అవుతారని తాను విశ్వసిస్తున్నట్టు చెప్పారు. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్?సీఎం అవుతారని బీజేపీ నేత ప్రవీణ్? దారేకర్? అన్నారు.బీజేపీ నుంచి ఎవరైనా సీఎం పదవి చేపట్టాల్సి వస్తే అది దేవేంద్ర ఫడ్నవీసేనని స్పష్టం చేశారు. మరోవైపు ఎన్సీపీ చీఫ్ డిప్యూటీ సీఎం అజిత్ పవార్ పేరును ఆ పార్టీ నేత అమోల్ మిట్కారీ సీఎం రేసులోకి తీసుకొచ్చారు. ఈ ఎన్నికల్లో ఎన్సీపీ కింగ్ మేకర్ అవుతుందని చెప్పారు. కాగా, పుణెలో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నెక్స్ట్ మహారాష్ట్ర సీఎం అంటూ పోస్టర్లు కూడా వెలిశాయి. ఈ పోస్టర్లను ఎన్సీపీ నేత సంతోష్ నంగారే ఏర్పాటు చేయగా.. నిమిషాల్లోనే వైరల్‌గా మారాయి.

# భారత ఆర్థిక, రాజకీయాలపై అదానీ ప్రభావం



అమెరికాలో ఇంధనం, మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టుల్లో రూ. 84,492 కోట్ల (10 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నట్లు అమెరికా కొత్త అధ్యక్షుడిగా డోనల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ ప్రకటించారు. ఇప్పుడు అదానీపై అమెరికాలో కేసు నమోదు కావడం అటు రాజకీయ రంగంతోపాటు ఇటు వ్యాపార రంగంలోనూ తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. భారత్‌లో సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్.. వివిధ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు 265 మిలియన్ డాలర్లు (రూ. 2,238 కోట్లు) లంచంగా ఇవ్వజూపినట్టు న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. ఇదే విషయమై ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారానికి సంబంధించి గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు, అదానీ గ్రీన్ ఎనర్జీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సాగర్ అదానీతో పాటు మరో ఆరుగురిపై కేసులు నమోదవ్వడమే గాకుండా యూఎస్ కోర్టు అరెస్టు వారెంట్ కూడా జారీ చేసింది. ఈ వ్యవహారంపై తాజాగా అమెరికా స్పందించింది. ఈ సంక్షోభాన్ని ఇరు దేశాలు అధిగమించగలవని తాము విశ్వసిస్తున్నట్లు అధ్యక్ష భవనం శ్వేతసౌధం ఓ ప్రకటనలో తెలిపింది. భారత్-అమెరికా సంబంధాలు దృఢంగా ఉన్నాయని, ఈ సంక్షోభాన్ని ఇరు దేశాలు కలిసి అధిగమిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

వచ్చే 20 ఏండ్లలో కనిష్ఠంగా 2 బిలియన్ డాలర్లు లబ్ది పొందేందుకు అదానీ గ్రూప్ ప్రణాళిక సిద్ధం చేసినట్టు ఆరోపించింది. ఈ లంచం సొమ్మును సేకరించడానికి బ్యాంకులు, పెట్టుబడిదారులకు తప్పుడు సమాచారం ఇచ్చి మోసపుచ్చే ప్రయత్నాలు చేసినట్టు తెలిపింది. అమెరికా ఫెడరల్ కోర్టులో అదానీకి సంబంధించి ముఖ్యంగా రెండు అభియోగాలు నమోదైనట్టు అంతర్జాతీయ పత్రిక రాయిటర్స్ వెల్లడించింది. అందులో ఒకటి.. తప్పుడు సమాచారం చూపించి 2 బిలియన్ డాలర్ల మేర రుణాలకు అర్జీ పెట్టడం కాగా రెండోది.. అంతర్జాతీయ ఫైనాన్షియల్ సంస్థలు ఇచ్చిన భరోసాను చూపించి అమెరికాతో పాటు ఇతర దేశాల్లోని మదుపర్లకు 1 బిలియన్ డాలర్ల విలువైన బాండ్లను ఆఫర్ చేయడం.ఈ రెండు అభియోగాలపై న్యూయార్క్‌లోని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ కోర్టు అదానీ సహా ఏడుగురికి నోటీసులు జారీ చేసింది. మరోవైపు, ఫెడరల్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించిన కారణంగా గౌతమ్ అదానీ, సాగర్ అదానీతో పాటు ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న అజురా పవర్ అనే కంపెనీకి కూడా ఇదే కేసులో తాము నోటీసులు పంపించినట్టు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. కాగా, ఈ కేసులో నిందితులు ఎఫ్‌బీఐ, ఎస్ఈసీ దర్యాప్తును అడ్డుకోవడానికి కుట్ర పన్నినట్టు కోర్టు ఈ సందర్భంగా పేర్కొనడం గమనార్హం.

వ్యాపారం అదానీదే. ఆరు బొగ్గు ఆధారిత పవర్ ఎ÷-లాంట్‌లు కూడా ఆయన సొంతం. దేశంలోని విద్యుత్ రంగంలో ఆయనే అతిపెద్ద ప్రైవేట్ ప్లేయర్. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో 50 బిలియన్ల డాలర్ల(సుమారు రూ. 4 లక్షల కోట్లు) పెట్టుబడి పెడతానని చెప్పడంతో పాటు 8,000 కిమీ పొడవైన సహజ వాయువు పైప్‌లైన్‌ను నిర్వహిస్తున్నారు. దేశంలోని అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వేని నిర్మిస్తున్నారు. అలాగే అతిపెద్ద మురికివాడను అందంగా తీర్చిదిద్దే పనిలో ఉన్నారు. ఆయన వద్ద 45,000 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కూడా పలు దేశాల్లో ఆయన వ్యాపారాలు ఉన్నాయి. ఇండోనేసియా, ఆస్ట్రేలియాల్లో బొగ్గు గనులతో పాటు కెన్యా, మొరాకోలో ఇంధన ప్రాజెక్టులు నిర్వహిస్తున్నారు. టాంజేనియా, కెన్యాలోనూ మౌలిక వసతుల ప్రాజెక్టులపై దృష్టి సారించారు. గౌతమ్ అదానీ కంపెనీ దశాబ్దాలుగా స్టాక్ మ్యానిపులేషన్, అకౌంటింగ్‌లో మోసాలకు పాల్పడిందంటూ అమెరికా షార్ట్ సెల్లర్ కంపెనీ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ 2023 జనవరిలో ఒక నివేదికను విడుదల చేసింది. దురుద్దేశపూర్వకంగా, తప్పుడు సమాచారంతో ఈ నివేదికను రూపొందించారని అదానీ గ్రూపు తోసిపుచ్చింది. ఆ తర్వాత దాదాపు రెండేళ్లుగా తన ఇమేజ్‌ను పునర్నిర్మించుకునేందుకు అదానీ ప్రయత్నిస్తున్న తరుణంలో తాజాగా లంచానికి సంబంధించిన ఆరోపణలు మరోసారి ఆయనను చుట్టుముట్టాయి.

ప్రపంచ దేశాలు పునరుత్పాదక శక్తి రంగంవైపు అడుగులు వేస్తున్న క్రమంలో సౌర విద్యుత్తు రంగంలో పెద్దయెత్తున పెట్టుబడులు పెట్టాలని అదానీ గ్రూప్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా భారత్‌లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో ఎలాంటి పోటీ లేకుండా కాంట్రాక్ట్ టెండర్లను దక్కించుకొనేందుకు ఏపీ, ఒడిశా, తమిళనాడు, జమ్ముకశ్మీర్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు అదానీ గ్రూప్ ప్రతినిధులు రూ. 2,238 కోట్ల మేర లంచాలు ఆఫర్ చేసినట్టు అమెరికా ఎఫ్‌బీఐ తన ఆరోపణల్లో వెల్లడించింది. తద్వారా

అదానీపై అమెరికాలో కేసు నమోదుకావటం ఇప్పటికే భారత ఆర్థిక వ్యవస్థపై, అదానీ గ్రూపుపై ప్రభావం చూపుతున్నాయి. తాజా ఆరోపణలకు కేంద్రంగా ఉన్న అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ కూడా 60 కోట్ల డాలర్ల (సుమారు రూ. 5 వేల కోట్లు) బాండ్ల జారీ విషయంలో ముందుకు వెళ్లలేమని ప్రకటించింది. అదానీతో భారత దేశ ఆర్థిక వ్యవస్థ లోతుగా ముడిపడి ఉంది. ఆయన దేశంలో 13 ఓడరేవులు (30 శాతం మార్కెట్ వాటా), ఏడు విమానాశ్రయాల(ప్రయాణికుల రద్దీలో 23 శాతం)తో పాటు సిమెంట్ వ్యాపారం (20 శాతం మార్కెట్ వాటా) నిర్వహిస్తున్నారు. దేశంలో రెండో అతిపెద్ద సిమెంట్

తాజా ఆరోపణలు మార్కెట్ సెల్-ఆఫ్‌ను, దర్యాప్తును ప్రేరేపించాయి. భారత మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఈ ఆరోపణలపై దర్యాప్తు చేస్తోంది. ప్రస్తుతం స్వదేశంలో ప్రాజెక్టుల కోసం మూలధనాన్ని సేకరించడం అదానీకి ఇది సవాలుగా మారొచ్చు. మార్కెట్ స్పందించిన తీరును చూస్తే ఇది ఎంత తీవ్రమైన అంశమో తెలుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాలనుకున్న అదానీ ప్రణాళికలకు తాజా అభియోగాలు ఆటంకంగా మారొచ్చు. ఒక అంతర్జాతీయ విమానాశ్రయాన్ని టేకోవర్ చేయడంతో పాటు వివాదాస్పద ఇంధన ఒప్పందానికి సంబంధించి ఇప్పటికే ఆయన కెన్యా, బంగ్లాదేశ్‌లో సవాళ్లను ఎదుర్కొన్నారు. ఇప్పటికే, గౌతమ్ అదానీ గ్రూప్‌తో ఉన్న రెండు కీలక ఒప్పందాలను కెన్యా అధ్యక్షుడు విలియం రూటో రద్దు చేశారు. తమ విచారణ సంస్థలు, భాగస్వామ్య దేశాలు అందించిన కొత్త సమాచారం ఆధారంగా ఒప్పందాలను రద్దు చేసినట్లు రూటో చెప్పారు. ఇక రాజకీయంగా చూస్తే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇప్పటికే దీనిపై మాట్లాడారు. అదానీని అరెస్ట్ చేయాలంటూ పిలుపునిచ్చారు. భారత్‌లోని ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వడం ఇక్కడ వార్త కాదు. కానీ, అందులో పేర్కొన్న మొత్తాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఈ లంచాన్ని అందుకున్న కొంతమంది పేర్లు కూడా అమెరికా వద్ద ఉండొచ్చని అనుమానంగా ఉంది. ఇది భారత రాజకీయాల్లో కలకలం రేపొచ్చు. ఈ కేసులో ఇంకా చాలా విషయాలు బయటకు రావాల్సి వుంది.

# ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం

- కాంగ్రెస్ అంటే ప్రజల నమ్మకం
- కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చింది అంటే ఖచ్చితంగా నెరవేరుస్తుంది
- డోర్నకల్ నియోజక వర్గంలోనీ పలు గ్రామాలలో పర్యటన
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన డోర్నకల్ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్



**వారధిన్యూస్,మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గం మరిపెడ,చిన్న గూడూరు మండలంలోని ఎల్లం పేట,చిన్న గూడూరు, జయ్యారం, గుండం రాజు పల్లి, విస్సం పల్లి, గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని,దొడ్డు వడ్లకు రూపాయలు 2320 ఇస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. పేదలకు,రైతాంగానికి మేలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రైతు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి రెండు లక్షల రుణమాఫీని తెలంగాణ ప్రభుత్వము చేసిందని గుర్తు చేశారు.సంక్రాంతి నుంచి పేదలకు, స్కూలు విద్యార్థులకు, హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వబోతున్నట్లు తెలిపారు. గతంలో పనిచేసిన ప్రభుత్వానికి రైతుల పట్ల,పేదల పట్ల ,చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు పేదలను గాని ,రైతాంగాన్ని గాని పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. రైతు భరోసాలో భాగంగా అర్హులైన రైతులందరికీ ఒక ఎకరానికి సంవత్సరానికి 15 వేల రూపాయలు తప్పకుండా చెల్లిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫిర్యాదు

**వారధి న్యూస్ మహబూబ్‌నగర్ :** అసెంబ్లీలో మాట్లాడితే తమ సమస్యలు తీరిపోతాయని ప్రజలు నమ్ముతారని అయితే అసెంబ్లీ లో లేవనెత్తిన సమస్యలపై కూడా అధికారులు చర్యలు తీసుకోకపోతే ఇక అసెంబ్లీ లో మాట్లాడి ప్రయోజనం ఏమిటని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. తాను అసెంబ్లీ లో చర్చించిన సమస్యలపై అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోలేదని చెప్పారు. ఈ విషయం గానే ఆయన శనివారం ఒక వినతి పత్రాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు సమర్పించారు. తన నియోజవర్గంలోనీ ఉదండాపూర్ రిజర్వాయర్ కు సంబంధించిన భూ సేకరణలో భారీ గా అక్రమాలు జరిగాయని, భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులో అవకతవకలు జరిగాయని తన దృష్టికి రావడంతో ఈ విషయం గురించి తాను అసెంబ్లీ లో కూడా మాట్లాడి ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని కోరానని చెప్పారు. అయితే ఈ వ్యవహారంలో అధికారులు ఇంతవరకు స్పందించలేదని అన్నారు. ఉదండపూర్ భూ సేకరణ పై విచారణ చేయించాలని, ఇందులో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ ను కోరారు.అలాగే జడ్చర్ల ఫార్మా సెజ్ లో ఉన్న అరబిందో ఫార్మా కంపెనీ విడుదల చేస్తున్న కలుషిత నీరు కారణంగా ముడిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెరువు పూర్తిగా కలుషితమై అందులో చేపలు చచ్చి పోతున్నాయని, పంటలు పండడం లేదని, ప్రజలు కూడా అనారోగ్యాల బారిన పడుతున్నారని తాను అసెంబ్లీ లో ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అయి-ంతే ఈ విషయం గురించి కూడా ఇప్పటి వరకూ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోగా అరబిందో ఫార్మా కంపెనీ ఇప్పటికీ కలుషిత నీటిని చెరువు లోకి వదులుతూనే ఉందని వాపోయారు. ఈ విషయం గురించి వెంటనే చర్యలు తీసుకొని ముదిరెడ్డిపల్లి గ్రామాన్ని కాపాడాలని అనిరుధ్ రెడ్డి కోరారు.అదేవిధంగా ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే కోనో కార్పస్ చెట్లను తొలగించాలని తాను కోరిన విషయంగా కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. అసెంబ్లీలో తాము లేవనెత్తిన సమస్యలను పరిష్కరించకుండా, తాము వేసిన ప్రశ్నలకు సమాధానాలు కూడా రాకపోతే ఇక అసెంబ్లీ లో మాట్లాడి ప్రయోజనం ఏముందనే భావన కలుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. తాను అసెంబ్లీ లో లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, సమస్యలను పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి కోరారు.

**ప్రివిలేజ్ మోషన్ పెట్టండి:**

రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మెన్ పై ప్రివిలేజ్ మోషన్ పెట్టాలని అనిరుధ్ రెడ్డి స్పీకర్ ను కోరారు. పోలీస్ రిక్రూట్మెంట్ విషయం గా హై కోర్టు గత



ఏప్రిల్ 29 న ఉత్తర్వులు జారీ చేసిందని అయితే దీనిని పూర్తిగా విస్మరించి నియామక ప్రక్రియ చేపడుతుండడంతో ఈ విషయం గురించి మాట్లాడడానికి తాను చైర్మెన్ కు అనేక సార్లు ఫోన్ చేసినా ఆయన తన ఫోన్ తీయలేదు అని చెప్పారు. ఒక ప్రజా ప్రతినిధి గా తాను తన దృష్టికి వచ్చిన విషయాన్ని ఆయనకు చెప్పాలని ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. అందుకే బోర్డు చైర్మెన్ పై ప్రివిలేజ్ మోషన్ పెట్టాలని అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**వారధి న్యూస్ మెదక్ బ్యూరో :** సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపల్స్, వార్డెన్స్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల, కేజీబీవీ, రెసిడెన్షియల్, అర్బన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజింగ్ జరగకుండా, నాణ్యమైన ఆహారం అందించే అంశంపై సంబంధిత, అన్ని సంక్షేమ వసతి గృహాల జిల్లా అధికారులు, హాస్టల్ వార్డెన్స్, ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాలకు సరఫరా అవుతున్న బియ్యం, సరుకుల నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. ముడి సరుకులు నిలువచేసే స్టోర్ రూమ్ లో పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రలు క్లీనింగ్లో జాగ్రత్తలు తీసుకోవాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సబ్బుతో చేతులు కాళ్లు శుభ్రపరచుకోవాలని, నాణ్యమైన సన్న బియ్యం, తాజా కూరగాయలు తో మెనూ సిద్ధం చేయాలన్నారు. భోజనం సిద్ధం చేసి పాఠశాల వసతి గృహాల విద్యార్థులకు అందించేటప్పుడు తప్పనిసరిగా వంటను టేస్ట్ చేయాలని, ఆ విధంగా చేసిన యెడల ఆహార పదార్థాల నాణ్యత రుచులు తెలుస్తాయని, ఏమైనా ఆహారం కల్తీ జరిగిన వెంటనే గుర్తించి విద్యార్థులకు ఆహారం వలన పాయిజన్ జరగకుండా చర్యలు చేపట్టి వచ్చున్నారు.పప్పులు, ఇతర దినుసులు మరియు ఇతర సరఫరా సామగ్రి నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.ఆర్.ఓ ప్లాంట్లు పనితీరును పరిశీలించాలని సురక్షిత మంచినీరు అందించాలని సూచించారు. వారానికి కనీసం మూడు సార్లు వసతి గృహాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే మంగళ, బుధవారాలలో వంట చేసే సిబ్బందికి శిక్షణ నిర్వహించాలని శిక్షణలో పాఠశాలలు,హాస్టల్స్ లో సన్న బియ్యం తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం తయారు చేసి పరిశుభ్రతతో విద్యార్థిని విద్యార్థులకు వడ్డించే విధానం పూర్తి అవగాహన చేయాలన్నారు.ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ఆహార నాణ్యతను పరిశీలించే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.
ఏదేని నాణ్యతలో లోపించి విద్యార్థులు ఇబ్బందులు పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అన్ని వసతి గృహాలును మండల ప్రత్యేక అధికారులు, లు తనిఖీలు నిర్వహించి నివేదికలు సేకరించాలని సూచించారు. అంతకుముందు హైదరాబాదు నుండి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి అన్ని జిల్లా కలెక్టర్లకు సంక్షేమ వసతిగృహాల నాణ్యమైన భోజనం అందించడం పై సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సెల్ కాన్ఫరెన్స్లో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ వసతిగృహాల్లో సమస్యల నివృత్తికి జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఇందులో



అదనపు కలెక్టర్ నగేష్ ప్రత్యేక అధికారిగా, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, పౌరసరఫరాల శాఖ అధికారి వీరందరూ సమన్వయంతో అన్ని సంక్షేమ వసతిగృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి, లోటుపాట్లను సవరించే ప్రక్రియ చేపట్టేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారి, శశికళ,బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, మైనారిటీ సంక్షేమ అధికారి జె మాళ్ళనాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభలకు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలకు ఆహ్వానం

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

**వారధి న్యూస్ , గోదావరిఖని :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశ ప్రజలకు అంకితం చేసి 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గంలో డిసెంబర్ 26 నుండి, బాబాసాహెబ్ అంబేద్కర్ పరమపదించిన డిసెంబర్ 6 వరకు 10 రోజులపాటు వివిధ కార్యక్రమాలను చేపడుతుంది. ఇందులో భాగంగా శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ని తిలక్ నగర్ లోని తన నివాసంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమాలకు ఆహ్వానించారు. అదేవిధంగా గోదావరిఖని ఏసిపి



మడత రమేష్, గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, టూ టౌన్ సిఐ ప్రసాదరావు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండల ని కూడా ఆహ్వానించడం జరిగింది. భారతదేశానికి దిశా నిర్దేశం చూపించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ దిక్సూచి అయిందని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వెల్లడించారు. మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజైనా నవంబర్ 26న. భారత రాజ్యాంగ ఆమోదం ఆత్మగౌరవ కార్నర్ సభలను నిర్వహిస్తున్నామని, ఈ కార్నర్ మీటింగ్ లకు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, జిల్లా కో కన్వీనర్ దుబాసి బొందయ్య, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కో కన్వీనర్ పంజా అశోక్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# బాదేపల్లి మార్కెట్ కమిటీ స్థాయిని పెంచండి

- ప్రభుత్వానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వినతి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థాయిని స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్ కు పెంచాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. మార్కెట్ కమిటీ స్థాయిని పెంచడం తో పాటుగా అందుకు తదనుగుణంగా సిబ్బంది, సౌకర్యాలను కూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు సమర్పించారు.



మహబూబ్ నగర్ జిల్లా లోని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ ఎంతో చరిత్ర కలిగిన పాత మార్కెట్ యార్డ్ అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రసిద్ధి చెందిన ఐదు వ్యవసాయ మార్కెట్లలో ఇది కూడా ఒకటి అన్నారు. ఈ మార్కెట్ లో వ్యవసాయ ఉత్పత్తులకు పలికే ధరలను రేడియో, టీవీ లలో ప్రసారం చేస్తారని, ఇక్కడ పలికే ధరలను బట్టి ఇతర మార్కెట్ లలో ధరలను నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు.

# మహారాష్ట్రలో బిజెపి పార్టీ ఘన విజయం



- సికింద్రాబాద్‌లో సంబరాలు
- ఘన విజయంతో బాణా సంచాలతో పాటు, స్వీట్లు పంచి ప్రజలతో కలిసి సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు
- బిజెపి నాయకుడు మేకల సారంగపాణి

**వారధి న్యూస్, హైదరాబాద్ :** మహారాష్ట్రలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించడంతో సికింద్రాబాద్ నియోజకవర్గం వారాసిగూడ లో బిజెపి నాయకులు బాణాసంచాలు కాల్చి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ బిజెపి పార్టీకి విజయం కట్టబెట్టారు అని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రజలకు సికింద్రాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ ప్రజలందరి నుండి ప్రత్యేక కృతజ్ఞతలని ఈ సందర్భంగా తెలిపారు. దేశం మొత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటుందని అనటానికి మహారాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పే నిదర్శనమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వచ్చే ఎలక్షన్లలో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేసిన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు మేకల సారంగపాణి. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

# వెలిజర్లలో కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ విద్యార్థులు సందర్శన




- ప్రాథమిక పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు

**వారధి న్యూస్, షాద్ నగర్:** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ యూనివర్శిటీ లో గ్రామీణ అవేర్‌నెస్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్ (%=ూాఔజ్రూ%) విద్యార్థులు ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. కిచెన్ గార్డెన్ అభివృద్ధికి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ యూనివర్శిటీ, కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ మోజార్ల బీఎస్సీ నాలుగవ సంవత్సరం ఆర్ హెచ్ డబ్ల్యు ఈ పి విద్యార్థుల సహకారంతో వివిధ రకాల మొక్కలతో గార్డెన్ ఏర్పాటు చేశారు. పకృతి నీ పరిరక్షించడంలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా విద్యాసంస్థలకు అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత తమపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం పంటల సాగు, గ్రీన్‌హౌస్ నిర్వహణ, సేంద్రీయ వ్యవసాయం మరియు సంబంధిత ఉద్యానవన పద్ధతుల్లో ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం వంటి కార్యకలాపాలను, విద్యార్థుల ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించడం వంటి కార్యచరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో హర్షిత రెడ్డి, హర్షిత, వైష్ణవి ,ఝాన్సీ, అశ్విత, స్నేహ ,చరిత, ప్రధానోపాధ్యాయుడు సుఖేందర్ రెడ్డి, జీవశాస్త్రం ఉపాధ్యాయుడు వెంకటేష్, రవీందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్ సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

- ఈనెల 27న కార్మికుల ఖాతాల్లో జమ కానున్న బోనస్
- సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

**వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** సింగరేణి సంస్థలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1, 2024 నుంచి అక్టోబరు 24, 2024 మధ్యలో పనిచేసి రిటైర్ అయిన కార్మికులకు సంబంధించిన పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్( దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నామని ఈనెల 27వ తేదీన వారి ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతుందని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిటైర్ అయిన 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్టంగా 93, 750 రూపాయలు చొప్పున మొత్తం 18 కోట్ల 27 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 27న రిటైర్డు కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉ



న్నతాధికారులను ఆదేశించారు.



## విద్యార్థులకు అందించే భోజనం పరిశుభ్రమైన నాణ్యతతో కూడినదై ఉండాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- జిల్లాలో బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ గురుకులాలు,సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలు, ఆస్పత్రులలో అందించే ఆహారం పై సమీక్ష నిర్వహించిన
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా అదనపు కలెక్టర్లు, సీతారామారావు, దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులు, బీసీ ,ఎస్సీ గురుకులాలు సంక్షేమ హాస్టల్లో నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ, సంక్షేమ హాస్టల్స్ , ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, హాస్టల్ కు రవాణా జరుగుతున్న బియ్యాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దు అని, బియ్యాన్ని పరిశీలించిన తర్వాతే తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వంట మనుషులు బియ్యాన్ని పరిశుభ్రంగా కడిగి వన్డాలని తెలియజేశారు. ఎప్పటికప్పుడు తాజా కూరగాయలు ఉండేటట్లు చూడాలని పాడైన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వాడొద్దని సూచించారు. గుడ్లను జాగ్రత్తగా పరిశీలించి నాణ్య మైన వాటిని విద్యార్థులకు అందించాలన్నారు. వంట సరుకులు తేమ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వసతి గృహాలను అధికారులు తనిఖీ చేయాలని, అక్కడ విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులు పరిశీలించాలని, హాస్టల్స్ లో చేపట్టాల్సిన పనులు, పిల్లలకు అవసరమైన ఇతర మౌలిక వసతుల ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. రెసిడెన్షియల్ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పిల్లల భోజనంలో వాడే కూరగాయల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వార్డెన్లకు సూచించారు. గురుకుల పాఠశాలలో ముఖ్యంగా త్రాగునీరు, వర్షపు నీటి నిలువ, మరుగుదొడ్లు, అండర్ డ్రైనేజ్ సమస్యలు లేకుండా చూడాలని కలెక్టర్ ప్రిన్సిపల్ కు ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని, విద్యార్థులతో ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. వండిన ఆహారాన్ని అధికారులు పరీక్షించిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని కలెక్టర్ తెలియజేశారు. వంట అవసరమైన సరుకులు నాణ్యమైనవి వాడాలని తెలియజేశారు. వంట పాత్రలు పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.

పరిశుభ్రమైన నీటిని ఉపయోగించాలని, సురక్షితమైన మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. సంక్షేమ హాస్టలను గురుకులాలను పాఠశాలలను ఆర్డీఓలు తహసిల్దార్లు ఎంపీడీవోలు తరచుగా పర్యవేక్షించాలని తెలియజేశారు. సివిల్ సప్లై అధికారులు నాణ్యమైన బియ్యాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. తరగతి గదులను పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని, టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా ఉండేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం మెనూ ప్రకారం అందించాలని అధికారులను ఆదేశించారు. అలసత్వం వహించే అధికారులపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో అధికారులు ఎంఈఓలు, రెసిడెన్షియల్ పాఠశాలల మరియు కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వేగవంతం చేయాలి

- వరి కొనుగోళ్లను పర్యవేక్షించాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో :** గ్రామాల్లో మున్సిపాలిటీలలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం కలెక్టర్ బాదావత్ సంతోష్ వరి ధాన్యం, పత్తి కొనుగోళ్లు, సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై ఆర్డీవోలు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని సివిల్ సప్లై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలలో అవసరమైనన్ని టార్పాలిను, ప్యాడి క్లీనర్స్ ,డిజిటల్ మెకో మీటరు, తదితర అవసరాలపై చర్చించారు. మండల స్థాయిలో తాహసిల్దార్లు, ఎంపీడీవోలు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి, వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా జిల్లాలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. జిల్లాలోని గ్రామస్థాయిలో మండలాల వారీగా సామాజిక సర్వే ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు. సర్వే సమగ్ర వివరాల డాటా ఎంట్రీనీ ఆపరేటర్ల తో డాటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు.

డేటా ఎంట్రీ కోసం అవసరమైనన్ని కంప్యూటర్లు ఉన్నాయా, డాటా ఎంట్రీ ఏన్యూమరేటర్ సమక్షంలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా జరగాలని, తెలియజేశారు. సర్వే పూర్తి వివరాలపై డీపీఓ నివేదికను కోరారు. సర్వే పూర్తిచేసిన ఫారాల భద్రత స్టోరేజ్ పై ఎంపీడీవో, కమిషనర్ లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల పంపిణీలో అవినీతికి పాల్పడితే సహించేది లేదు

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- కొల్లాపూర్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**వారధి న్యూస్, కొల్లాపూర్ :** కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలలో లబ్ధిదారులకు అందించే నగదులో మధ్య దళారులు అవినీతికి పాల్పడితే సహించేది లేదని రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యాటక ,సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం చేశారు. శనివారం కొల్లాపూర్ నియోజక కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ఏడు మండలాలకు చెందిన 164 మంది కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకం లబ్ధిదారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు చెక్కుల అందజేశారు . ఈ సందర్భంగా లబ్ధిదారుల ఉద్దేశించి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.... కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారుల ను రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా 15 రోజుల్లోపు వారికి చెక్కులు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామాల్లోనే కంప్యూటర్లు ప్రింటర్లు అందుబాటులో పెట్టుకోవాలని అక్కడే పథకం వివరాలు పూర్తిగా స్వీకరించాలని అధికారులను మంత్రి జూపల్లి ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలలో లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు మీసేవ సెంటర్లలో లబ్ధిదారుల నుండి 100 రూపాయల కన్నా ఎక్కువ తీసుకోరాదని అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు గ్రామాలలో దళారులు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకం లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తన దృష్టికి తీసుకొస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే లేదని చర్యలు తప్పమన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలలో అవినీతి కి పాల్పడితే వారిపై విచారణ చేయిస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంత్రి జూపల్లి స్వయంగా చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ భ న్సీ లాల్ కొల్లాపూర్ తాసిల్దార్ మురళీధర్ రావు కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ మేకల రమ్య మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** ఎవరి సిఫార్స్ లేకుండా అర్హులైన గిరిజన లబ్ధిదారులకు మాత్రమే టు బిహెచ్కె ఇండ్లు అందించాలని సంబంధిత లబ్ధిదారులను అధికారులు గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖమత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. 250 ఇండ్లు పూర్తి అయిన చిన్న చిన్న మరమత్తుల కారణంగా ఖాళీగా ఉంచడంతో అవి పాడైపోవడానికి ఆస్కారం ఉంటుందని 12 కోట్ల 62 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఇండ్లు తప్పనిసరిగా పేదవారైనా గిరిజన లబ్ధిదారులను గుర్తించి అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఏజెన్సీ ఏరియా పరిధిలోని టెండర్స్ పూర్తి అయినవి, సగం వరకు నిర్మాణం చేపట్టి మిగిలిపోయినవి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటే జిల్లా కలెక్టర్ పిఓ ద్వారా అనుమతులు తీసుకొని కరెంటు సమస్యలు గానీ మైనర్ రిపేర్లు ఏమన్నా ఉంటే పనులు ప్రారంభించాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన వెంటనే సంబంధిత కాంట్రాక్టర్లకు గతంలో చూపిన రేట్ల ప్రకారమే పైకము అందించడం జరుగుతుందని ఆ దిశగా సంబంధిత ఈ ఈ లు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి డిసెంబర్ నాటికి లబ్ధిదారులందరికీ అందజేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, భద్రాచలం అశ్వరావుపేట శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు జారే ఆదినారాయణ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** గురుకుల పాఠశాలల్లో ఖచ్చితమైన మెనూను పాటించాలని, సరఫరా అయ్యే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు వండి వడ్డించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఉయ్యాలవాడ బీసీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు వండిన భోజన నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, నాణ్యతతో కూడిన భోజనం అందిస్తున్నారా, అని విద్యార్థులను అడగగా వారు పెడుతున్నారని సమాధానం ఇచ్చారు. పాఠశాలలోని స్టోర్ రూమ్ ని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో పరిశుభ్రతను పాటించి క్రమపద్ధతిలో సరుకులను అమర్చాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిద్రిస్తున్న డార్మెటరీ హాల్ ను సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. విద్యార్థులు అనారోగ్యంపాలు కాకుండా తీసుకుంటున్న జాగ్రత్తలపై విద్యార్థులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు మెడికల్ కిట్స్, మందులు, కనీస అవసరాలు అందుతున్న విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో విద్యార్థులు చదువుకునే స్టడీ రూంను పరిశీలించారు. విద్యార్థులకు అందించాల్సిన కనీస వసతులు, భోజనాలను కూడా అడిగి తెలుసుకున్నారు. గురుకులాల్లో బాధ్యత గల ఫుడ్ సూపర్వైజర్, విద్యార్థుల మెస్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పిల్లలకు వండిపెట్టే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను కలక్టర్ పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు రిజిస్టర్లో తీసుకోవాలని, నాణ్యత విషయంలో రాజి పడొద్దన్నారు. బియ్యం కానీ కూరగాయలు బాగు లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, ప్లేట్లు, చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది పర్యవేక్షణ చేయాలని సూచించారు.

స్టాక్ రిజిస్టర్, డైలి రిజిస్టరు ఖచ్చితంగా నిర్వహించాలని వాటిలో ఫుడ్ సూపర్వైజర్ తో పాటు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు ఉండాలని ఆదేశించారు.



## రామగుండం మండల పరిధిలో కల్యాణ లక్ష్మీ, షాద్ ముబారక్ చెక్కులు పంపిణీ

- ప్రతి ఆడబిడ్డకు అండగా ప్రభుత్వం ఉంటుంది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.

**వారధి న్యూస్, గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమాన్నీ ఏర్పాటు చేసి చెక్కులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేశారు. ఈ సందర్బంగా రామగుండం మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులు అయినటువంటి 235 మంది లబ్ధిదారులకు 2,35,27,260 ( రెండు కోట్ల ముప్పై ఐదు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల అరవై) రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మహిళా సాధికారితనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సంక్షేమానికి ప్రభు త్వం పెద్దపీట వేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెడుతుందని చెప్పారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ దానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే ఇటు కార్పొరేషన్ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది, అటు పల్లెల్లో రైతు సోదరలకు అండగా ఉండడానికి పూర్తి భరోసాను కలిపియ్యడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణ కొరకు కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జంగాలగుట్ట, బుడగ జంగాల కాలనీల్లో భారీ కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ ఎం. కృష్ణ ఆధ్వర్యంలో 80 మంది పోలీసు సిబ్బందితో నిర్వహించిన ఈ తనిఖీల్లో 250 ఇళ్లను సోదా చేశారు. ఈ సందర్భంగా పత్రాలు లేకున్న 2 కార్లు, 3 ఆటోలు, 25 ద్విచక్ర వాహనాలు సహా మొత్తం 30 వాహనాలు సీజ్ చేసి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహన యజమానులు తమ పత్రాలను చూపితే మాత్రమే వాహనాలు తిరిగి ఇవ్వబడతాయని తెలిపారు. ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ, నేరాల నిర్మూలన కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని, కాలనీల్లో కొత్త వ్యక్తుల కదలికలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి, గుడుంబా, గుట్కా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హితవు పలికారు.

ముఖ్య సూచనలు:

వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.

డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రాలు కలిగి ఉండాలి.

పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు.

మహిళల భద్రత పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సైబర్ నేరాలపై అవగాహన:

సందేహాస్పద లింకులు, మెసేజ్‌లను తెరవద్దు.

లాటరీ, లోన్, గిఫ్ట్ మోసాలకు లోనుకాకుండా జాగ్రత్తగా ఉండాలి.

సైబర్ నేరం జరిగితే 1930 లేదా డయల్ 100కు ఫిర్యాదు చేయవచ్చు.

తనిఖీలను సీసీ కెమెరాలు మరింత మెరుగుపరుస్తాయని, ప్రజలు తమ కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐలు, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోం గార్డులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆశీస్సులు మనందరిపై ఉండాలి

### ఎమ్మెల్యే ఎన్నెం శ్రీనివాసరెడ్డి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 99 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని సత్యసాయి బాబా వారి మందిరంలో జరిగిన జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారికి హారతి ఇచ్చి అనంతరం ఆయన మాట్లాడుతూ చాలా సంవత్సరాల క్రితమే సాయిబాబా వారు విద్య వైద్యం పైన ప్రత్యేక దృష్టి సారించారని, కొన్ని లక్షల మంది పేదలకు ఉచిత వైద్యం అందించారని, ఎన్నో విద్యాలయాలు ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడమే కాకుండా క్రమశిక్షణ తోటి ఉన్నత చదువులు అందించారని ఆయన చెప్పారు. పుట్టపర్తి లో బాబా వారు నిర్మించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కేవలం ఆరు నెలల లోనే పూర్తి చేసుకోవడం నిజంగా అద్భుతమైన విషయం అని, మానవమాత్రులకు ఏమాత్రం సాధ్యంకాదని ఆయన చెప్పారు. బాబా వారు మన మధ్యన లేకపోయినా ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఇప్పటికి అదే స్ఫూర్తి నింపుకొని భక్తి శ్రద్ధలతో క్రమశిక్షణ కలిగి ఉన్నారని ఇది సత్యసాయి బాబా వారి యొక్క కృప యే అని ఆయన పేర్కొన్నారు. అందరూ కూడా ఆ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆశీస్సులు పొంది సమాజంలో మంచి కోసం పనిచేయాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, జాజి మొగ్గ నర్సింహులు, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, శ్రీనివాసరెడ్డి మరియు సత్యసాయి సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు



- డిప్యూటీ డిఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి హెచ్చరిక

**వారధి న్యూస్, షాద్ నగర్:** కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి సమయపాలన ప్రాముఖ్యతను చాటి చెప్పి, సిబ్బందికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఆసుపత్రి పనితీరు మెరుగుపరచడానికి తీసుకోవలసిన చర్యల గురించి వివరంగా చర్చించారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటించడం, విధుల్లో నిబద్ధతతో పని చేయడం ద్వారా సేవా ప్రమాణాలు మెరుగుపడతాయని ఆమె స్పష్టం చేశారు.

**డాక్టర్ విజయలక్ష్మి సూచించిన ముఖ్యమైన అంశాలు**

సమయపాలన పాటించకుండా విధులకు ఆలస్యంగా హాజరయ్యే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సబ్ సెంటర్ల పర్యవేక్షణ ను సూపర్వైజర్లు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల పనితీరును పరిశీలించి నివేదిక ఇవ్వాలని చెప్పారు. ఎన్సీడీ, అబా టార్గెట్లను ముందుగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. మాతాశిశు సంరక్షణకు గర్భిణీ స్త్రీల పరీక్షలు, ఐరన్ మాత్రల పంపిణీ, 0-5 ఏళ్ల పిల్లలకు టీకాల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆన్లైన్ డాటా అప్డేట్ ను ఎప్పటికప్పుడు డేటా పూర్తి చేయడం తప్పనిసరి అని చెప్పారు.

ఈ సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, సి. హెచ్.ఓ మంజుల వాణి తదితరులు పాల్గొని, కార్యాచరణ ప్రణాళికపై సూచనలు ఇచ్చారు. సమయం పాటించడం వైద్య సిబ్బందిపై ఉన్న బాధ్యతగా డాక్టర్ విజయలక్ష్మి గుర్తుచేశారు.

# సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి

- అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా జిల్లా అధికారులు కృషిచేసి ముఖ్యంగా పేద ప్రజానికానికి ఎటువంటి సమస్యలు రాకుండా ప్రజలకు సర్వీస్ చేస్తే సామాన్య ప్రజలు అన్ని విధాల లబ్ధి పొందుతారని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం భద్రాచలంలోని కేకే ఫంక్షన్ హాల్ లో భద్రాచలం నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని వివిధ శాఖల శాఖల అధికారులతో శాఖల ఏజెన్సీ మండలాలలోని సమస్యల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వం ఆలోచనను ఆచరణలో పెట్టి గిరిజన కుటుంబాలకు గిరిజన రైతులకు గిరిజన గ్రామాలలోని మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి బీద ప్రజానీకానికి చెందవలసిన అన్ని పథకాలు అందే విధంగా చొరవ చూపాలని అన్నారు. గిరిజన గ్రామాలలో బీటీ రోడ్ల విషయం గానీ చెక్ డ్యాములు కరెంట్ స్తంభాలు గిరిజన రైతులకు త్రీఫేస్ లైను మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ ద్వారా సరఫరా చేసే మంచినీటి విషయంలో కానీ ఆరోగ్య శాఖ ద్వారా బీద ప్రజానీకానికి అందించే సేవలు విషయంలో గానీ ఎటువంటి లోటుపాట్లు కలగకూడదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్మాణం చేపట్టే బిటి రోడ్లు నియోజకవర్గంలో త్వరగా పూర్తయ్యేలా చూడాలని ప్రోగ్రెస్ లో ఉన్నవి వెంటనే పనులు ప్రారంభించాలని భద్రాచలంలో డంపింగ్ యార్డ్ నిర్మాణం పూర్తి అయినందున వాటికి సంబంధించిన మిషనరీ అమర్చి 15 రోజులలో ప్రారంభించాలని అలాగే మారుమూల గిరిజన గ్రామాలలో ఐటిడిఏ ఇంజనీరింగ్ ద్వారా చేపట్టిన రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఫారెస్ట్ వారి అనుమతులు ఏమైనా ఉంటే జిల్లా కలెక్టర్ పిఓ ద్వారా సంబంధిత ఫారెస్ట్ అధికారులను సంప్రదించి ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకొని ఒక వారంలో పనులు అయ్యేలా చూడాలని అలాగే గిరిజన గ్రామాలలో గిరిజన విద్యార్థిని విద్యార్థుల కోసం నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలలు ఆశ్రమ పాఠశాలలు జిపి బిల్డింగ్స్ కమ్యూనిటీ హాల్స్ బీటీ రోడ్స్ పనులు ప్రారంభించి పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ లక్ష్మి పథకం కింద 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు ఇవ్వాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా త్రీఫేస్ లైను తప్పనిసరిగా ఏర్పాట్లు చేసి నిరంతరంగా విద్యుత్తు ప్రసరించేలా చూడాలని ఫారెస్ట్ వారి అబ్జెక్షన్తో ఆగిన త్రీఫేస్ లైను వారిని సంప్రదించి క్లియరెన్స్ తెచ్చుకొని కరెంట్ పోల్స్ అమర్చాలని లోవోల్టేజి సమస్య ఉన్న గ్రామాలలో అవసరమైతే అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని లేనియెడల కెపాసిటర్ అమర్చి విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం పర్ణశాల ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ ద్వారా సరిగా నీరు సరఫరా జరగడం లేదని తన దృష్టికి వచ్చిందని వెంటనే గిరిజన ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూడాలని ఏమైనా పనులు పెండింగ్లో ఉంటే జనవరి వరకు కంప్లీట్ చేసి ఎండాకాలం కూడా ఇబ్బందులు కలగ కుండా బీద ప్రజానీకానికి నిరంతరం మంచినీటి సరఫరా కావాలన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా గిరిజన రైతుల పంట పొలాలకు తప్పనిసరిగా సరిపడ నీరు అందించాలని కెనాల్ చెక్ డ్యాములు మ-రమ్మత్తులో ఉన్నవి పూర్తి చేయాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుచున్న ఆశ్రమ పాఠశాలలో జిపిఎస్ పాఠశాలల్లో టీచర్ల కొరత లేకుండా సర్దుబాటు చేయాలని తక్కువ పిల్లలు ఉన్న చోట ఎక్కువ టీచర్లు ఉంటే వారిని వేరే దగ్గర సర్దుబాటు చేయాలని గిరిజన పిల్లలు మాత్రం చదువు పరంగా ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఆయన అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గిరిజన గ్రామాలలో అన్ని పీహెచ్సీలలో సిబ్బంది గిరిజనులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని డయాలసిస్ పేషెంట్లకు ప్రత్యేకంగా భద్రాచలంలోనే వైద్యం అందించాలని ప్రయాణ భారం పడకుండా చెర్లలో డయాలసిస్ సెంటర్ వెంటనే ప్రారంభించి వైద్య సేవలు అందించాలని అన్నారు. ధాన్యం కొలుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ వారికి ఇచ్చిన టార్గెట్ ప్రకారము ధాన్యం కొనుగోలు చేయాలని అలాగే అర్హులైన ప్రతి గిరిజన రైతులకు తప్పనిసరిగా రైతు భౌనాస్ అందించాలని ఎవరైనా రైతులు మరణిస్తే వారికి ప్రమాద బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయలు అందించే విధంగా చూడాలని పత్తి కొనుగోలు విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వద్దు గాని పత్తి గాని తరుగు తేమ అని శాఖలు చూపి ఇష్టం వచ్చినట్టుగా కోత విధించవద్దని అన్ని సమ-పాళ్లల్లో పరిశీలించి కొనుగోలు చేసి వారికి సకాలంలో డబ్బులు అందించాలని అన్నారు. సంబంధిత మెడికల్ ఆఫీసర్లు ఎవరైనా రైతు చనిపోతే వెంటనే వారికి డెత్ సర్టిఫికెట్ అందించాలని ఎవరైనా అశ్రద్ధ చేస్తున్నట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ మాట్లాడుతూ మల్టీ జోన్ పరిధిలోని గిరిజన గ్రామాలలో ముఖ్యంగా ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలో టీచర్ల కొరత ఎక్కువగా ఉందని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్నిచోట్ల టీచర్లను సర్దుబాటు చేయాలని చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సహాయం కోసం వచ్చే గిరిజనులకు సరైన వసతులు లేవని ముఖ్యంగా బెడ్లు లేవని చర్ల వెంకటాపూర్ దుమ్ముగూడెంలలో తప్పనిసరిగా గిరిజన విద్యార్థుల సౌకర్యార్థం డిగ్రీ కళాశాలలు నెలకొల్పాలని కాస్మోటిక్ చార్జీలు పెరిగినందున ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీల కొరకు తప్పనిసరిగా వేడి నీరు అందుబాటులో ఉంచాలని ఆర్వో ప్లాంట్లు మరమత్తులో ఉన్నచోట త్వరగా రిపేరు చేయించి అందరికీ మంచినీరు అందేలా చూడాలని అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూ అందరి అధికారుల సహకారముతో భద్రాచలం నియోజకవర్గం ఇందిరమ్మ రాజ్యం గా రూపుదిద్దుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గృహ నిర్మాణ శాఖ మాత్యులు ఎంతో శ్రద్ధతో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలంలోనే పేద ప్రజానీకానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపకానికి శ్రీకారం చుడుతున్నామని గోదావరి వరదల వలన ముంపునకు గురి అయ్యే గ్రామాలను సురక్షితంగా ఉంచడానికి నూతనంగా కరకట్ట నిర్మాణం చేపట్టి 40 శాతం వరకు పూర్తి చేయడం జరిగిందని భద్రాచలం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని వాటిని కూడా త్వరగా పూర్తి చేస్తామని గిరిజన గ్రామాలలోని సిసి రోడ్లు రైతులకు సాగునీరు కరెంటు కెనాల్స్ మిషన్ భగీరథ నీరు అందరికీ అందించడానికి అధికారుల సహాయ సహకారాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి గారి సమక్షంలో వివిధ శాఖల అధికారులు ముఖ్యంగా పంచాయతీరాజ్, ఇరిగేషన్ వైద్య ఆరోగ్యశాఖ కరెంటు వ్యవసాయ శాఖ విద్యాశాఖ మిషన్ భగీరథ ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ సంబంధించిన పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని పేద ప్రజానీకానికి వైద్యం పరంగా విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం హాస్టల్స్ కళాశాలలో మౌలిక వసతులు ప్యాడి కాటన్ ప్రోగ్రెస్ పెరగాలని అధికారులు సమన్వయంతో పనిచేసి శాఖలకు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఎస్పీ రోహిత్ రాజ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ఐ టి డి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, మల్టీ జోన్ వివిధ శాఖల జిల్లా అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రాములవారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి



**వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని శనివారం తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్, ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే 70 కోట్ల రూపాయలను రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని ఈ మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించినటువంటి ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి ప్రజలకు వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొన్నారు. భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరొకసారి ఆయన గుర్తు చేశారు.



## బాల్య వివాహం చేసిన వారెవరైనా నేరస్థులే

- బాల్య వివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ

**వారధి న్యూస్, వనపర్తి టౌన్ :** బాల్య వివాహాల వల్ల బాలికలు విద్యావకాశాలు కోల్పోవడం, ఆరోగ్య పరమైన సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక అసమానతలు లాంటి తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటాయని బాల్య వివాహం చేసిన వారెవరైనా నేరస్థులేనని మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధ్వర్యంలో శనివారం వనపర్తి పట్టణంలోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ పాఠశాల బాలికలకు సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలు అనేది దేశంలో ఒక పెద్ద సమస్య మారిందని, బాల్య వివాహాల వలన పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయనీ అన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికుల వలన బాలబాలికలు తమ చదువుకు దూరం అవుతున్నారని తెలిపారు. సైబర్ నేరాల వల్ల ఎంతో మంది బాల బాలికలు చిన్న వయసులోనే అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 18 సం నిండిన తర్వాత వివాహం చేసుకోవాలనీ, అలా లేని పక్షంలో బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం చట్టరీత్యా చర్య శిక్షకు గురవుతారని తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్ బారిన పడకుండ విద్యార్థులు సోషల్ మీడియాలో ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ లో అమ్మాయిలు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. సోషల్ మీడియాలో వివిధ లింక్స్ పంపించి ఇబ్బందులకు గురి చేస్తారని, ఓటిపిల పేరుతో, ఓఎల్ఎక్స్, ఫేస్ బుక్ నకిలీ ఐడిల రూపంలో, మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపి ఆ లింక్ క్లిక్ ఎలాంటి లింక్స్ వచ్చినా కూడా వాటిపైన క్లిక్ చేయకుండా జాగ్రత్త పడాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100,వయోవృద్ధులు సంబంధించి 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం స్పెషలిటీ ఫైనాన్షియల్ లిట్రేసీ సుమ, పోలీస్ షీ టీం ఎస్సై, భరోసా కేంద్రం సభ్యులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో యావత్ మాల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాల సాహెబ్ మగ్లేకర్ 10 వేల మెజార్టీ తో గెలుపు



వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: యావత్ మాల్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరించిన డిసిసి అధ్యక్షులు అచ్చం పేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ యావత్ మాల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా నాయకులను సమన్వయం చేస్తూ , నెల రోజులపాటు నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో తిరుగుతూ బూత్ సాయి నుండి, పార్టీ బలోపేతం నియోజకవర్గ నాయకుల సమన్వయం మరియు బూత్ సాయి నుండి ఓటర్ మ్యాపింగ్, పోల్ మేనేజ్మెంట్ చేస్తూ మహారాష్ట్ర యావత్ మాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాల సాహెబ్ గెలుపుకుకృషి చేసిన ఎమ్మెల్యే. డా. వంశీకృష్ణ కు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా జిల్లా భరత్ నియామకం

వారధి న్యూస్, షాద్ నగర్: తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యూసెట్ శ్రీనువాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా, చల్లా భరత్‌ను రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమిస్తూ అనుమతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా అధ్యక్షుల మీద నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించినందుకు చల్లా భరత్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంఘాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్, మహేష్, నిఖిల్, శివ, రవి తదితరులు పాల్గొని ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. సభలో బీసీ సమాజం ఆర్థిక, సామాజిక అభివృద్ధి, యువతలో నాయకత్వ గుణాల పెంపు పై ప్రత్యేక చర్చలు జరిగాయి.



## వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్

వారధి న్యూస్, వనపర్తి: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ మొత్తాన్ని రూ. 6,000కు పెంచి వెంటనే అమలు చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని నరసింహ (జిల్లా ప్రధాన కార్యదర్శి) మరియు %దీ%. బంగారయ్య (పానుగల్ మండల అధ్యక్షులు) గోప్లాపూర్ గ్రామ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తన హామీలను త్వరగా అమలు చేయాలని, వికలాంగులకు అందించిన హామీలు వీరి జీవితాల్లో స్వల్ప మార్పులు కాక, పెద్ద మార్పులుగా నిలవాలని అన్నారు. బొల్లెద్దుల బాలరాజు, చాకలి స్వామి, మిద్దె మురళి, గజ్జల స్వామి, గజ్జల లక్ష్మయ్య, చాకలి కురుమయ్య, నారాయణ, సాయిలు, ఇంద్రమ్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

వారధి న్యూస్, వనపర్తి: వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్సీ ఎస్టీ హాస్టల్‌లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లా స్వేరో అధ్యక్షుడు దేవని ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల సందర్భంగా డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు ప్రత్యేక ఘనతను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రసంగించిన వారు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జీవితంలో పేద విద్యార్థులను డాక్టర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా తయారుచేసి, ఎంతోమందిని ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించే విధంగా ప్రోత్సహించిన మహానుభావుడని కొనియాడారు. సమానత్వానికి ప్రతీకగా, అన్ని వర్గాలను సమానంగా చూసే వ్యక్తిగా ఆయనకు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ వేడుకల్లో అశోక్ స్వేరో (వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి), పరమల ప్రకాష్ స్వేరో (సీనియర్ నాయకులు)తో పాటు పలువురు స్వేరో సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్‌లో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ ప్రాక్టీస్

- శాంతిభద్రతలను పరిరక్షించటమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యం



వారధి న్యూస్, గోదావరిఖని : అక్రమంగా గుమ్మిగుడిన జన సమూహాలను కంట్రోల్ చేయుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163( %దీమా% )భారతీయ నాగరిక్ సురక్ష సంహిత సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో ఎఆర్ ఎసిపి సుందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ సివిల్, ఎఆర్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు. ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయ-స్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి ఏసీపీ వివరించారు. మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు, వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ఐ దామోదర్, మల్లేశం, సంపత్ లు అర్మడ్ సిబ్బంది డెమో ప్రదర్శన చేపించి తరువాత గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగింది. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది..? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు..? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమం లో ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, సంపత్, గోదావరిఖని సబ్ డివిజన్ ఎస్ఐ లు, పెద్దపల్లి సబ్ డివిజన్ ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు అనిల్, పోచలింగం, ఏ ఆర్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ కుటుంబానికి దక్కిన గౌరవం

- త్రిప్పి శెట్టి శంకర్ సోదరుడికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి
- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు,యువత

వారధి న్యూస్, షాద్ నగర్: జీవించి ఉన్నంత వరకు నమ్ముకున్న పార్టీలో ఏండ్లుగా ఉండి అటు పార్టీకి,ఇటు ప్రజలకు సేవలు చేసిన ఉద్యమ కారుడి త్రిప్పి శెట్టి శంకర్ కుటుంబానికి నిజంగానే దక్కిన గౌరవం అని చెప్పుకోవచ్చు.ఎందుకంటే ఆయన రెండవ సోదరుడు కరుణాకర్ కు నియోజకవర్గం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి వరించడం పట్ల గ్రామ,మండలం ప్రజలు, యువత, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### కరుణాకర్ రాజకీయ నేపథ్యం

గ్రామ స్థాయి నుండి మండలం,నియోజకవర్గం స్థాయి,ఉమ్మడి జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు తన అడుగులు వేసిన స్వర్గీయ త్రిప్పి శెట్టి శంకర్ మెదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ తనదైన పంతాలో పార్టీలో కలసి మెలసి ఉంటూ గ్రామ,మండల ప్రజలకు సేవలలోనే తన జీవితాన్ని అంకితం చేయడంతో పాటు అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేశాడు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిఎసిఎస్.చైర్మన్ గా పనిచేసారు.నాటి మాజి ఎమ్మెల్యే శంకర్ రావుతో పాటు నేటి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వరకు అందరికి సుపరిచితుడుగా మన్ననలు పొందాడనేదాంట్లో ఎలాంటి సందేహం లేదని చెప్పకనే చెప్పవచ్చు. మళ్ళీ ఇన్నాళ్లకు అలాంటి రాజకీయ కుటుంబానికి చెందిన మరో యువ నాయకులు త్రిప్పి శెట్టి కరుణాకర్ ను షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా వరించడం పట్ల ఆ కుటుంబ సభ్యులే కాదు గ్రామ,మండలం యువకులు, ప్రజలు, పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే కేశంపేట మండలం కొండారెడ్డి పల్లి గ్రామానికి చెందిన త్రిప్పి శెట్టి కరుణాకర్ కు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి రావడం వెనక ప్రస్తుతం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తూ, ధన్యవాదములు తెలియజేస్తున్నారు.



### ఎమ్మెల్యే శంకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు

మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావడం పట్ల కరుణాకర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.కాగా,కరుణాకర్ ప్రస్తుతం షాద్ నగర్ పట్టణంలో చైతన్య జూనియర్ కాలేజి లో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.అంతే కాదు చైతన్య జూనియర్ కాలేజి మరియు విజ్ఞాన్ డిగ్రీ కాలేజీ లలో డైరెక్టర్ గా ఉన్నారు..అన్న(శంకర్)పిఎసిఎస్.చైర్మన్ ఉన్నప్పుడే తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా టీజేఏసీ నేతగా షాద్ నగర్ లో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.ప్రస్తుతం షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా స్థానిక ఎంఎల్ఏ ఒక ఉద్యమ కారుడ్ని నియమించటం పట్ల ఉద్యమకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇన్నాళ్లకు ఉద్యమ కారుడికి ఉన్నత పదవి వరించడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇక ముందు కూడా ఉద్యమ కారులకు మొదట అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

## పాఠశాలలే ప్రగతికి మార్గాలు

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి: పాఠశాలలే ప్రగతికి మార్గ సూచికలని మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ అన్నారు. కొత్తగూడెం మండల రిసోర్స్ కేంద్రంలో మండలంలో గల సకల పాఠశాలల హెచ్ఎంలతో రివ్యూ సమావేశాన్ని మండల విద్యాశాఖాధికారి డాక్టర్ ప్రభు దయాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో చేపట్టే విద్యా పర కార్యక్రమాలను పథకాల గురించి వివరించారు. డిఎస్ సి -24 ద్వారా నూతనంగా హెచ్ఎంలుగా చేరిన వారికి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ రివ్యూ చేసిన అంశాలను ప్రతి పాఠశాలలో ఏ విధంగా నిర్వహించాలో కూలంకుషంగా వివరించారు. పలు సందేహాలను స్పష్టంగా నివృత్తి చేశారు. వచ్చేనెల 4న న్యాస్ పరీక్షకు 3, 6, 9 తరగతుల విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల గ్రాంట్లు సర్వ శిక్ష గ్రాంట్లు ఏ విధంగా వేటి కోసం ఖర్చు చేయాలో వివరించారు. వచ్చే నెల నుండి అకడమిక్ వార్షిక పర్యవేక్షణలు నిర్వహించనున్న దృష్ట్యా సకల రికార్డులను నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల వివరాలను వచ్చేనెల 9 లోపు విధిగా తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. వచ్చేనెల 2వ తేదీలోపు కలెక్టరు సూచించిన సానిటేషన్ కిట్ ను ప్రతి పాఠశాలలో కొనుగోలు చేసి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాంజలి ఆప్ లో నమోదును వచ్చేనెల 9లోపు పూర్తి చేయాలన్నారు. మధ్యాహ్న భోజన విషయంలో హెచ్ఎంలులు టీచర్లు అంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ మెనూ ప్రకారం పరిశుభ్రకర పరిస్థితుల్లో వడ్డించేలా చూడాలన్నారు. తేడా వస్తే అందరిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అప్రమత్తంగా ఉండి ద్యార్థుల సంక్షేమం కోసం సకల చర్యలను విధిగా చేపట్టాలని సూచించారు. ఈ రివ్యూ సమావేశంలో హెచ్ఎంలు, సీఆర్పీలు ఎంఆర్పి కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ నుంచి తిరుపతికి సూపర్ లగ్జరీ బస్సులు

వారధి న్యూస్ , కొల్లాపూర్ : గత ఏడాదిన్నర క్రితం నుండి కొల్లాపూర్ ఆర్టీసీ బస్సు డిపో నుండి తిరుమల తిరుపతి దేవస్థానానికి నడుపుతున్న డీలక్స్ బస్సుల స్థానంలో సూపర్ లగ్జరీ బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఉమా శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం వారి విజ్ఞప్తి మేరకు , పుష్ బ్యాక్ సీట్లు కలిగిన సూపర్ లగ్జరీ బస్సులు ప్రారంభిస్తున్నామని తెలిపారు . అందులో భాగంగానే డీలక్స్ బస్సుల స్థానంలో సూపర్ లగ్జరీ బస్సులను శనివారం సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభించారు. ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటలకు కొల్లాపూర్ బస్ స్టేషన్ నుండి తిరుపతికి బయలుదేరి ఉదయం 6 గంటలకు చేరుకుంటదని, అదే రోజు మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు తిరుపతి నుండి బయలుదేరి హైదరాబాద్ వెళుతుందని వారు తెలిపారు. హైదరాబాదులో ఉదయం 4 గంటలకు బయలుదేరి కొల్లాపూర్ చేరుకుంటుందని ఆయన తెలిపారు.

### జగద్గిరిగుట్టకు డీలక్స్ బస్సులు

గతంలో తిరుపతి రూట్ లో నడిపించే డీలక్స్ సర్వీసులను కొల్లాపూర్ నుండి జగద్గిరిగుట్టకు నడిపిస్తున్నట్లు వారు తెలిపారు. ఆ సర్వీసు కొల్లాపూర్ బస్టాండ్ నుండి మధ్యాహ్నం మూడు గంటలకు బయలుదేరి హైదరాబాద్ కు సాయంత్రం 6:50 కి చేరుకుంటుందని తిరిగి అక్కడినుండి సాయంత్రం 7:15 నిమిషాలకు జటప్రోలుకు బయలుదేరుతుందని వారు తెలిపారు. తిరిగి మరుసటి రోజు జటప్రోలు నుండి ఉదయం మూడున్నర గంటలకు బయలుదేరి జగద్గిరిగుట్టకు 9 గంటలకు చేరుకుంటుందని, అక్కడినుండి 9:30 గంటలకు బయలుదేరి కొల్లాపూర్ కు చేరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ మార్పును డిపో పరిధి ప్రయాణికులు గమనించి ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరాలని డిపో మేనేజర్ ఉమాశంకర్ కోరారు.



## ఘనంగా డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

వారధి న్యూస్, కొల్లాపూర్ : బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను కొల్లాపూర్ పట్టణంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఇంటి నుంచి ర్యాలీగా వెళ్లి ఎన్‌టీఆర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... పేదల కోసం నిస్వార్థ సేవకుడిగా స్వేరో తెలంగాణ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్పిన బహుజన ముద్దబిడ్డ, రిటైర్డ్ అడిషనల్ డీజీపీ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర చెరుకు సంఘం అధ్యక్షులుగా గోపి



వారధి న్యూస్ బిఆత్మకూర్., అమరచింత మున్సిపాలిటీ పట్టణానికి చెందిన వైస్ చైర్మన్ జిఎస్ గోపి రాష్ట్ర చెరుకు సంఘం అధ్యక్షుడిగా శనివారం ఎంపిక కాబడినది. శనివారం రాష్ట్ర చెరుకు రైతు సంఘం సదస్సు ఖమ్మం జిల్లా నెలకొండపల్లిలో జరిగినది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా డీఎస్ గోపిని ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చెరుకు రైతులకు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఫోన్ ద్వారా విలేకరులకు తెలియజేశారు.



## నేటి నుండి ఓపెన్ యూనివర్సిటీ యూజీ తరగతులు ప్రారంభం

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యూజీ తరగతులను ఈ నెల 24వ తేదీ నుండి జరుగుతాయని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వణిజ, యూజీ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ వెంకట్ శనివారం విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలలో తెలిపారు. ఈ అవకాశాన్ని మొదటి సెమిస్టర్ మూడో సెమిస్టర్ ఐదో సెమిస్టర్ విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తరగతులకు హాజరుకావాలని వారు పేర్కొన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



# ప్రయోగాలకు ప్రయోజనం చేకూర్చేనే సార్థకత

## 52వ రాష్ట్రస్థాయి జిల్లా బాల వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వారధి న్యూస్, వనపర్తి:** 52వ రాష్ట్రస్థాయి జిల్లా బాల వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థులు చేసిన ప్రయోగాలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో మరింత ప్రయోజనకరంగా మారతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఈ నెల 21 నుండి 23వ తేదీ వరకు వనపర్తి పట్టణంలోని సూర్యచంద్ర ప్యాలెస్ స్కూల్లో జరిగిన ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వనపర్తి నియోజకవర్గం లో విద్య, వైద్య, వ్యవసాయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రూ. 550 కోట్ల ప్రణాళికలు సమర్పించామని, ఇందులో 160 కోట్లు సీఎం చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. అంతేకాకుండా, వనపర్తిలో ఎడ్యుకేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హబ్ మంజూరు చేయడం విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గం సుగమం చేస్తుందని అన్నారు. వనపర్తి జిల్లాకు ప్రత్యేకంగా 25 ఎకరాల్లో స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయని, తెలంగాణలో కేవలం రెండు స్పోర్ట్స్ స్కూల్స్‌లో వనపర్తి ఒకటిగా నిలిచిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, ఇతర అధికారులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాలిస్తే ముప్పే!

- భూమిలోని పోషకాలపై తీవ్ర ప్రభావం
- పంట దిగుబడి తగ్గే ఛాన్స్
- వాయు కాలుష్యంతో రైతులకు చేటు
- అవగాహన కల్పనకు వ్యవసాయ శాఖ సన్నద్ధం



**వారధి న్యూస్: మెదక్ బ్యూరో :** మెదక్ జిల్లాలో 5 లక్షల పైచిలుకు ఎకరాల వ్యవసాయ భూములు ఉండగా 3.50 లక్షల పైచిలుకు ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా వరి మూడు లక్షల ఎకరాలు సాగు చేస్తున్నారు. పంట కొయ్యలతో పాటు వాటి అవశేషాలను రైతులు కాల్చివేస్తున్నారు. చెబుతోంది. అవగాహన కల్పించేందుకు సిద్ధమవుతోంది. ఒకవేళ తగలబెడితే చర్యలు తప్పవని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఢిల్లీ. పంజాబ్ లాంటి రాష్ట్రాల్లో ఇలాంటి చర్యల వల్ల ఈ ప్రాంతాల్లో వాయు కాలుష్యంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. బడులకు సెలవులు ఇస్తున్నారు. వరి. హెచ్చరిస్తున్నారు.

### కాల్చి వేస్తున్న వరి

వరి కొయ్యలు. ఆయా పంటల దహనం చేయరాదు. నష్టం జరగొచ్చు. భూమిలోని పోషకాలు తగ్గి పడిపోవచ్చు. పంటకు మేలు చేసే పోషకాలు దెబ్బతింటాయి. ముఖ్యంగా నైట్రోజన్. ఫాస్ఫరస్. పొటాషియం ఆవిరై భవిష్యత్తులో పంటల ప్రతికూల ప్రభావం పడనుంది. అంతేకాదు వాయు కాలుష్యం వల్ల రైతు ఆరోగ్యానికి చేటు కూడా. అందువల్ల వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించేందుకు సన్నద్ధం అవుతున్నారు.

### కొయ్యలను కాలిస్తే జరిగే నష్టాలు ఇవే

- పంటల అవశేషాల కల్పటంతో వాయు కాలుష్యం పెరుగుతుంది. ఊపిరితిత్తుల సంబంధిత ఆరోగ్య సమస్యలు కలుగుతాయి.
- మట్టిలోని సూక్ష్మజీవులు దెబ్బతిని. మట్టి జీవచక్రం అస్తవ్యస్తంగా మారుతుంది.
- మట్టిలోని నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుంది. పంటలకు నీటి అవసరం పెరుగుతుంది.

భూసారం పెంపునకు దోహదం

- వరి కొయ్యల. ఇతర అవశేషాలు తగలబెట్టకుండా నేలలో కలియ దున్నితే అవి సహజ సేంద్రియ ఎరువులుగా మారి భూసారం పెరుగుతుంది. కంపోస్టు ఎరువులుగా తయారు చేసుకోవచ్చు. పశువులకు మేతగా ఉపయోగించుకోవచ్చు.
- వరి కోయ్యలను మాల్చింగ్ పదార్థంగా వాడటం వల్ల నేల తేమశాతం పెరుగుతుంది. మొక్కకు కూడా అనుకూల వాతావరణం లభిస్తుంది.

### దుక్కిలో దున్నేస్తేనే మేలు



కొయ్యలు. ఇతర ఆవశేషాలు తగలబెట్టడంతో భూసారం దెబ్బ తింటుంది. భవిష్యత్తులో పంటల దిగుబడి గణనీయంగా తగ్గొచ్చు. వాయు కాలు ష్యంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. తగల బెట్టకుండా దుక్కిలో దున్నే స్తే సేంద్రియ ఎరువులు తయారవుతాయి. కొయ్యలను తగలబెట్టితే రైతులపై చర్యలు తప్పవు.

**– గోవింద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మెదక్**

# మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసుల ధర్నా



**వారధి న్యూస్ ములుగు ప్రతినిధి నవంబర్ 23 :** ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన వాజేడు మండలంలో మావోయిస్టుల దుశ్చర్య ను నిరసిస్తూ శనివారం ఉదయం ఆదివాసీలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఇన్ ఫార్మర్ల నెపంతో నిన్న రాత్రి ఇద్దరిని మావోయిస్టులు దారుణంగా నరికి చంపిన విషయం పాఠకు లకు తెలిసిందే. ఈ దుశ్చర్యను నిరసిస్తూ శని వారం ఉదయం ఆదివాసీలు, ఆదివాసీ సంఘా ల నాయకులు ఏటూరు నాగారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనం తరం ధర్నా చేపట్టారు. శుక్రవారం వాజేడు మండల పరిధిలోని పెనుగోలు గ్రామానికి చెందిన ఇద్దరు ఆదివాసీలు ఉయిక రమేష్, ఉయిక అర్జున్ ను మావోయిస్టులు ఇన్‌ఫార్మర్ నెపంతో హతమార్చినఈ దుశ్చర్యను వ్యతిరేకి స్తూ. ఏటూరు నాగారం వై జంక్షన్ నుంచి బ స్టాండ్ వరకు మావోయిస్టులు డౌన్ డౌన్ అం టూ నినదించారు. మావోయిస్టు పోరాటం అం టే ఆదివాసీలను చంపటమేనా అని నినాదాలు చేశారు.

# ప్రభుత్వ మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యేకి వినతి



**వారధి న్యూస్, గోదావరి ఖని :** గోదావరిఖని ప్రభుత్వ మెడికల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం గోదావరిఖని క్యాంపు ఆఫీసులో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ కదారి సునీల్ ఎమ్మెల్యే కి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు వివరిస్తూ, కాంట్రాక్ట్ శానిటేషన్ కార్మికులకు ఉద్యోగ భద్రత, అధిక పని భారం వారం వారం డ్యూటీలో మార్పు అదనపు స్కావెంజర్ పనులు పురమాయింపు, విధుల నిర్వహణ గురించి జరుగుతున్న విషయాలపై శాసనసభ్యులు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే జిల్లా గౌరవ కలెక్టర్ కి సంబంధించిన కాంట్రాక్టర్ చరవాణిలో మాట్లాడుతూ.. ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, నెల నెల డ్యూటీలు క్లోజ్ చేసి వారం వారం వేయాలని స్వేంజర్స్ కార్మికులు చేసే పనిని వారితోనే చేయించాలని చెప్పడం జరిగింది. సమస్యలు చెప్పగానే వెంటనే స్పందించిన శాసనసభ్యులు కి ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు శనిగల శ్రీనివాస్, వైనల రవి, ఐలమ్మ, నర్మదా, శేఖర్, ప్రవీణ్, ఎలక రాంబాబు, శ్యామల, లలిత, మల్లమ్మ సిహెచ్ రాజేశ్వరి హసీనా, రాజేందర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 26 కోట్ల రూపాయల నిధులతో

# మెదక్‌కు నర్సింగ్ కళాశాల మంజూరు

- మెదక్ నియోజక వర్గానికి నూతన ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజురు
- రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేయాలి
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**వారధి న్యూస్, మెదక్ బ్యూరో :** మెదక్ నియోజక వర్గానికి 26 కోట్ల రూపాయలతో నర్సింగ్ కళాశాలను మంజూరు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత పదేండ్లలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో మెదక్ జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని ఆయన విమర్శించారు. మెడికల్ కళాశాల విషయంలో ఆనాటి ప్రభుత్వం కొబ్బరికాయలు కొట్టి మమా అనిపించుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే మెదక్ జిల్లాకు మెడికల్ కళాశాలతో పాటు నర్సింగ్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో 26 నియోజక వర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్లను మంజూరు చేయడం జరిగిందని, అందులో మెదక్ నియోజక వర్గం కు 1 ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యిందని ఆయన పేర్కొన్నారు.

### రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి...

మెదక్ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేయాలని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. శుక్రవారం మెదక్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పర్యటించిన ఆయన పట్టణంలోని పిల్లికొట్టాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై పోలీసులతో మాట్లాడారు. ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీ సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు



**వారధి న్యూస్, ఆత్మకూర్ :** ఆత్మకూరు పట్టణంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 99వ జన్మదిన వేడుకలను సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం ప్రభాతవార్త పుర వీధుల గుండా సంకీర్తనలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాయిబాబా దేవాలయం దగ్గర జెండా ఆవిష్కరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం విద్యార్థులకు వివిధ సాంస్కృతిక పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# ప్రియాంక విజయం పట్ల హర్షం

## మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా

**వారధి న్యూస్ బిఆత్మకూర్ :** కేరళలోని వైనాడు పార్లమెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ 3.94 లక్షల మెజార్ తో గెలుపొందడం పై ఆత్మకూరు మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా హర్ష వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గంలో ఇదివరకు రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహించారు ఇటీవల రాజీనామాతో ఉప ఎన్నికలు జరిగినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఆ ప్రాంత ప్రజలు ఓటు ద్వారా నీరాజనం పలికారని ఆయన తెలిపారు.

# ప్రభుత్వం వైఫల్యం తోనే హిందూ దేవాలయాలపై దాడులు

- దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- షాద్ నగర్ చౌరస్తాలో హిందూ సంఘాలు నిరసన ర్యాలీ

**వారధి న్యూస్, షాద్ నగర్:** హిందూ దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినం గా శిక్షించాలని షాద్ నగర్ చౌరస్తా ముఖ్య కూడలిలో హిందూ సంఘాలు ర్యాలీ నిర్వహించారు. గత రెండు రోజుల క్రితం జానంపేట వివేకానంద కాలనీలో బసవన్న దేవాలయంలో శివలింగం విగ్రహాలపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసిన ఘటనకు ఆగ్రహం వ్యక్తం చేస్తూ... షాద్ నగర్ చౌరస్తా ముఖ్యకూడాలిలో హిందూ సంఘాలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులు ప్రజల మనోభావాలను గాయపరుస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం వల్లనే ఈ దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక హిందూ దేవాలయాల లక్ష్యంగా దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. ఎక్కడ దాడులు జరిగినా పిచ్చోడు చేశాడని చెప్పి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. సంఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్న విచారణ చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. హిందూ దేవాలయాలపై దాడులు అరికట్టాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశారు. ఈ తరహా సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి దోషులను తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరమని తెలిపారు. సంబంధిత అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక





# ఏదో షో కోసం పెంచే మొక్క అనుకునేరు..

## అయ్యబాబోయ్ ఎన్నో హెల్త్ బెనిఫిట్స్

రణపాల మొక్క శాస్త్రీయ నామం బ్రయోఫిలం పినటం. అందం కోసం ఆరుబయట పెంచే ఈ మొక్కలో ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి ఈ మొక్కలో అనేక యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ లక్షణాలు మెండుగా ఉన్నాయి.రణపాల శాస్త్రీయ మొక్క ఆకులు కాస్త మందంగా ఉంటాయి. తింటే వగరు, పులుపుగా అనిపిస్తాయి. ఈ మొక్క ఆకు ద్వారానే ప్రత్యుత్పత్తిని కొనసాగిస్తుంది. అంటే ఈ మొక్క ఆకులను నాటితే చాలు మొక్క మొలుస్తుంది. దీంతో ఇంటి ఆవరణలో సులభంగా పెంచుకోవచ్చు. ఈ మొక్క ఆకుల వల్ల బెనిఫిట్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రణపాయ ఆకులు కిడ్నీల సమస్యలు, కిడ్నీ స్టోన్లు ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. ఈ ఆకులను రోజూ ఉదయం, సాయంత్రం రెండు చొప్పున తినాలి. లేదా ఉదయం ఆకుల కషాయాన్ని 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. దీంతో కిడ్నీలు, బ్లాడర్‌లో ఉండే స్టోన్లు కరిగిపోతాయి. రణపాల ఆకులను తింటే రక్తంలోని క్రియాటిన్ లెవల్స్ తగ్గుతాయి. ఇది డయాలసిస్ రోగులకు మేలు చేస్తుంది. మూత్రపిండాల పనితీరు మెరుగు పడుతుంది. రోజూ ఉదయం, సాయంత్రం ఈ ఆకులను 2 చొప్పున తింటుంటే డయాబెటిస్ తగ్గుతుంది. షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి.రణపాల ఆకులను తినడం ద్వారా జీర్ణాశయంలోని అల్సర్లు తగ్గుతాయి. అజీర్ణం, మలబద్దకం సమస్యలను తగ్గించుకోవచ్చు. జలుబు, దగ్గు, విరేచనాలను నయం చేసే గుణాలు ఈ ఆకుల్లో ఉంటాయి. ఈ ఆకుల్లో యాంటీ పైరెటిక్ లక్షణాలు ఉంటాయి. అందువల్ల మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వచ్చిన వారు తీసుకుంటే హితకరంగా ఉంటుంది. రణపాల ఆకులను తినడం వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మూత్రంలో రక్తం, చీము వంటి సమస్యలు తగ్గుతాయి. ఈ ఆకులను తింటే జుట్టు రాలడం తగ్గుతుందది. తెల్ల వెంట్రుకలు రావడం ఆగుతుంది.



# ఈ నూనెను తక్కువ చేసి చూడకండి..

## ఇలా చేస్తే దెబ్బకు ఆ సమస్యలన్నీ పరార్

ఆముదం విత్తనాల నుండి తీసిన నూనె మానవ శరీరానికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. దీనిని ఆముదంగా పిలుస్తారు.. ఆముదం నూనెలో ఎన్నో పోషకాలు దాగున్నాయి. ఆయుర్వేదంలో దీని గురించి ప్రత్యేకంగా వివరించారు.. ఆముదం నూనెను ఎన్నో రకాల చికిత్సలో ఉపయోగిస్తారు.. దీనిని సాధారణంగా జుట్టు మసాజ్ కోసం ఉపయోగిస్తారు. ఆముదం విత్తనాల నుంచి తీసిన నూనె (ఆముదం నూనె) మానవ శరీరానికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. దీనిని ఆముదంగా పిలుస్తారు.. ఆముదం నూనెలో ఎన్నో పోషకాలు దాగున్నాయి. ఆయుర్వేదంలో దీని గురించి ప్రత్యేకంగా వివరించారు.. ఆముదం నూనెను ఎన్నో రకాల చికిత్సలో ఉపయోగిస్తారు.. దీనిని సాధారణంగా జుట్టు మసాజ్ కోసం ఉపయోగిస్తారు. ఆముదంలో కాల్షియం, ప్రొటీన్, కార్బోహైడ్రేట్, ఫ్యాటీ యాసిడ్, రిసినోలిక్ యాసిడ్, లినోలిక్ యాసిడ్ ఇందులో ఉంటాయి. దీంతోపాటు యాంటీమైక్రోబయల్.. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంది. ఇది ఎన్నో అనారోగ్య సమస్యలకు దివ్యౌషధంగా చెబుతున్నారు. అందుకే.. ఆయుర్వేదంలో ఆముదం అత్యంత ప్రభావవంతమైన నూనెగా పేర్కొంటారు. జుట్టు పెరుగుదలకు ఆముదం చాలా ఉపయోగకరంగా పరిగణిస్తారు. జుట్టు రాలడం లేదా బట్టతలతో బాధపడేవారు ఈ నూనెను తలపై అప్లై చేయడం మంచిది. ఇది మూలాలకు పోషణను అందిస్తుంది.. జుట్టును బలపరుస్తుంది.. ఇంకా దాని పెరుగుదలను మెరుగుపరుస్తుంది. ఆముదం జుట్టుకు ఎంత మేలు చేస్తుందో చర్మానికి కూడా అంతే మేలు చేస్తుంది. చర్మ వ్యాధులతో పోరాడడంలో ఆముదం చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీన్ని వాడితే మచ్చలు, మొటిమలు, పొడిబారడం వంటివి పోవడమే కాకుండా స్కిన్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. ఆముదం సహాయంతో మలబద్ధకం వంటి కడుపు సమస్యలను నయం చేయవచ్చు. పొట్టలో ఇలాంటి సమస్య ఉన్నప్పుడు ఆయుర్వేద వైద్యుల సలహా మేరకు ఈ నూనెను తాగవచ్చు. ఆముదంతో పీరియడ్స్ సమయంలో నొప్పిని కూడా మహిళలు నివారించవచ్చు. నిజానికి, ఆముదం గింజల్లో ఉండే రిసినోలిక్ యాసిడ్ ఋతుస్రావం సమయంలో ఉపశమనాన్ని అందించడానికి పనిచేస్తుంది. అయితే, మీరు నిపుణుల సలహా తర్వాత మాత్రమే ఉపయోగించాలి.

# ఈ వంటకం తినలేం..

## ప్లేట్‌లో వేసినా కంటికి కూడా కనిపించదు!



పాస్తా మాదిరి కనిపిస్తున్న ఈ వంటకం చూస్తుంటే నోరూరుతుంది కదూ.. కానీ దీనిని ప్లేట్లో వేస్తే మన కళ్లకు కనిపించదు. సరే స్పూన్తో తీసుకుని తిందామన్నా సాధ్యం కాదు. కానీ వందమంది డాక్టర్లు చేయలేని పని ఇదొక్కటి చేయకలదు. ఇదేదో పొడుపుకథ అనుకునేరు.. కానేకాదు..స్పఘెట్టి.. ఈ పేరు చాలా మందికి తెలియదు. నిజానికి ఇదొక ఇటాలియన్ వంటకం. నూడిల్స్ మాదిరి పొడవాటి పాస్తా వంటకం ఇది. ఫోర్క్ స్పూన్లతో దీనిని తింటారు. అయితే తాజాగా కొందరు సైంటిస్టులు నానో స్పఘెట్టిని తయారు చేశారు. అయితే ఇది తినడానికి చేసిన నూడిల్స్ వంటకం కాదు. అసలు ఇది కంటికి కూడా కనిపించదు. చాలా సూక్ష్మంగా ఉంటుంది. దీనిని చూడాలంటే స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్‌ను వినియోగించాల్సిందే. అత్యంత సన్నగా ఉన్న ఈ స్పఘెట్టిని లండన్‌లోని సైంటిస్టులు తయారు చేశారు. కానీ ఇది ఆహారం కాదు. ఇది నానో ఫైబర్. మనిషి కన్ను చూడలేనంత సూక్ష్మమైన ఈ నానో స్పఘెట్టి కేవలం 372 నానోమీటర్‌ల పొడవు ఉంటుంది. ఇది మనిషి తల వెంట్రుక జుట్టు కంటే దాదాపు 200 రెట్లు సన్నగా ఉంటుంది. దీని సాయంతో గాయాలు నయం చేయడానికి, ఎముకల పునరుత్పత్తితో సహా ఆరోగ్య సంరక్షణలో పురోగతికి ఉపయోగపడుతుందని సైంటిస్టులు అంటున్నారు. ఈ స్పఘెట్టి అనేది.. నానోఫైబర్స్ అని పిలువబడే మెటీరియల్స్ కుటుంబానికి చెందినది. ఇది ఔషధంగా, పరిశ్రమ రెండిరటిలోనూ ఉపయోగించే చాలా సన్నని దారాలు మాదిరి ఉంటది. ఈ ఫైబర్స్‌కి శ్వాసక్రియ కూడా ఉంటుంది. బ్యాక్టీరియాను నిరోధించేటప్పుడు గాలి, తేమను అనుమతిస్తాయి. వేగవంతమైన వైద్యం కోసం వీటిని బ్యాండేజీలుగా, కణజాల పెరుగుదలకు పరంజాగా, శరీరంలోని నిర్దిష్ట భాగాలకు మందులను తీసుకువెళ్లడానికి చిన్న డెలివరీ సిస్టమ్‌లుగా వీటిని ఉపయోగించవచ్చు. ఇది అక్షరాలా చాలా చిన్నగా ఉండే స్పఘెట్టి అని సైంటిస్టులోని ఒకరైన డాక్టర్ ఆడమ్ క్లాన్సీ అంటున్నారు. ఈ సున్నితమైన ఫైబర్‌లను రూపొందించడానికి పరిశోధకులు ఎలక్ట్రోస్పిన్నింగ్ అనే సాంకేతికతను ఉపయోగించారు. అంటే పాస్తాను తయారు చేసినట్లుగా కాదు. కానీ పిండి-ఆధారిత మిశ్రమం నుంచి దారాలను లాగడానికి డౌ ప్రెస్‌కు బదులుగా వారు విద్యుత్ ఛార్జ్‌ని ఉపయోగించారు. తెల్ల పిండి, ఫార్మిక్ యాసిడ్ మిశ్రమంతో దీన్ని తయారు చేశారు. యాసిడ్ పిండిలోని పిండి పదార్థాలను విచ్ఛిన్నం చేస్తుంది. ఇది నానోఫైబర్‌లుగా మారడాన్ని సులభతరం చేస్తుంది. ఎలక్ట్రికల్ ఛార్జ్ మిశ్రమాన్ని అతి-సన్నని తంతువులుగా విస్తరించి, వాటిని మెటల్ ప్లేట్‌లో జమ చేస్తుంది. ఈ ప్రక్రియలో యాసిడ్ ఆవిరైపోయింది. ఇలా ప్రపంచంలోని అతి చిన్న స్పఘెట్టి తంతువులను (దారాలను) తయారు చేస్తారు. దీనికి పిండినే ఎందుకు తీసుకున్నారంటే.. స్టార్చ్ బయోడిగ్రేడబుల్. అందువల్లనే వైద్య అవసరాలకు దీనిని వినియోగించారు. సాంప్రదాయ పద్ధతుల ద్వారా స్వచ్ఛమైన పిండిని తీసి, స్పఘెట్టిలను తయారు చేస్తారు.



# రోజుకో యాపిల్..

## ఇలా తింటే రెట్టింపు లాభాలు

యాపిల్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన పండు. ఇందులో ఉండే పోషకాలు అనేక రకాల వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. రోజూ ఒక యాపిల్ తినాలని వైద్యులు కూడా సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం పూట ఖాళీ కడుపుతో యాపిల్ తినడం శరీరానికి ఎంతో మేలు చేస్తుందని చెబుతున్నారు. ఇందులో ప్రొటీన్, ఐరన్, పీచు, కాల్షియం, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఈ అవన్నీ తప్పనిసరి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో యాపిల్ తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో తెలుసుకుందాం. యాపిల్స్ డైటరీ ఫైబర్ అద్భుతమైన మూలం. ముఖ్యంగా ఇది పెక్టిన్ వంటి కరిగే ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఆరోగ్యకరమైన జీర్ణక్రియను నిర్వహించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి డైటరీ ఫైబర్ కీలకం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డయాబెటిక్ బాధితులు కూడా వైద్యుల సలహా మేరకు యాపిల్ తీసుకోవచ్చు. యాపిల్ ఇనుముకు మంచి మూలం. ఇది రక్తహీనతను తొలగించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు, పిల్లలకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. యాపిల్స్ విటమిన్ సి, పొటాషియం, వివిధ బి విటమిన్లతో సహా అవసరమైన విటమిన్లు, ఖనిజాల గొప్ప మూలం. విటమిన్ సి రోగనిరోధక పనితీరు, చర్మ ఆరోగ్యం, కణజాల మరమ్మత్తుకు మద్దతు ఇచ్చే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. పొటాషియం ఆరోగ్యకరమైన రక్తపోటు, సరైన కండరాల పనితీరును నిర్వహించడానికి సహాయపడుతుంది. అదనంగా, యాపిల్స్‌లో ఉండే క్వెర్సెటిన్, కాటెచిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు కణాలను ఆక్సీకరణ నష్టం నుంచి రక్షిస్తాయి. క్యాన్సర్, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. యాపిల్‌లో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరుస్తూ ఆరోగ్యవంతంగా మార్చుతాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి చర్మాన్ని రక్షిస్తుంది. వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తుంది.



# వావ్ అనిపించే ఈ టీ రోజూ తాగితే..

## అద్భుత ప్రయోజనాలు

శీతాకాలం వచ్చేసింది. ఇప్పటికే చలి తీవ్రత ఎక్కువైంది. చల్లని వాతావరణం వల్ల ఆరోగ్యం కూడా దెబ్బతినడం మొదల్కెంది. దగ్గు, జ్వరం, జలుబు, ఫ్లూ, అంటువ్యాధుల సమస్యలు వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో మనం ఆరోగ్యంగా ఉండానికి ఒక కప్పు వేడి వేడి అల్లం టీ తీసుకోవటం బెటర్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. నిజానికి అల్లం టీ టేస్టీగా ఉండటమే కాదు.. ఇది మనల్ని ఎన్నో వ్యాధుల నుంచి కూడా కాపాడుతుందని చెబుతున్నారు. అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచూ తాగితే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. అల్లం టీ తరచూ తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి.. అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి. అల్లం టీలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. అందుకే చలికాలంలో తరచూ అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. అల్లం టీతో బరువు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అల్లంలోని సమ్మేళనాలు జీవక్రియను మెరుగుపరుస్తాయి. ఆకలిని కంట్రోల్‌లో ఉండేలా చేస్తుంది. దీంతో అతిగా తినకుండా ఉంటారు. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు అల్లం టీ కచ్చితంగా తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. అల్లం టీ డయాబెటీస్ ఉన్నవారికి కూడా ఎంతో ప్రయోజనకరంగా పనిచేస్తుంది. అల్లం టీ తాగితే ఇన్సులిన్ స్థాయిలు మెరుగుపడతాయి.

# జైస్వాల్ వరల్డ్ రికార్డ్!

పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటుతో తడబడినా, రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా సత్తాచాటుతోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి టీమిండియా సెకండ్ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ (90 బ్యాటింగ్‌బీ 193 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్సర్లు), కేఎల్ రాహుల్ (62 బ్యాటింగ్‌బీ 153 బంతుల్లో, 4 ఫోర్లు).. ఆసీస్ బౌలర్లను నిస్సహాయులుగా చేస్తూ స్కోరుబోర్డును నడిపించారు. ఆటలో రెండు సిక్సర్లు బాదిన యశస్వీ జైస్వాల్ అరుదైన ఘనత సాధించాడు. టెస్టు ఫార్మాట్‌లో ఓ క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా న్యూజిలాండ్ దిగ్గజ క్రికెటర్ బ్రెండన్ మెక్‌కలమ్ సరసన నిలిచాడు. 2014లో మెక్‌కలమ్ 33 సిక్సర్లు సాధించగా, ఈ ఏడాది అదే ఘనతను జైస్వాల్ అందుకున్నాడు. ఈ జాబితాలో మెక్‌కలమ్, జైస్వాల్ తర్వాతి స్థానాల్లో బెన్ స్టోక్స్ (26 సిక్సర్లు–2022), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (22 సిక్సర్లు–2005), వీరేంద్ర సెహ్వాగ్ (22 సిక్సర్లు–2008) ఉన్నారు. కాగా, ఓవర్‌నైట్ స్కోరు 67/7తో రెండో రోజు ఆటను ఆరంభించిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 51.2 ఓవర్లలో 104 పరుగులకే కుప్పకూలింది. జస్‌ప్రీత్ బుమ్రా (5/30) అయిదు వికెట్లతో విజృంభించాడు. హర్షిత్ రాణా (3/48) మూడు, మహ్మద్ సిరాజ్ (2/20) రెండు వికెట్లు పడగొట్టారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో మిచెల్ స్టార్క్ (26బీ 112 బంతుల్లో, 2 ఫోర్లు) టాప్ స్కోరర్. స్టార్క్ మినహా అలెక్స్ కేరీ (21బీ 31 బంతుల్లో, 3 ఫోర్లు), ట్రావిస్ హెడ్ (11బీ 13 బంతుల్లో, 2 ఫోర్లు), మెక్‌స్వీని (10బీ 13 బంతుల్లో, 2 ఫోర్లు) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు 46 పరుగలు ఆధిక్యం లభించింది. హేజిల్‌వుడ్ (7 నాటౌట్‌బీ 31 బంతుల్లో, 1 ఫోర్)తో కలిసి స్టార్క్ 25 పరుగలు భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో ఆఖరి వికెట్‌కు నమోదైన ఈ భాగస్వామ్యమే అత్యుత్తమం. అంతకుముంటు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 49.4 ఓవర్లలో 150 పరుగులకు ఆలౌటైంది. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (41బీ 59 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. రిషభ్ పంత్ (37బీ 78 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్), కేఎల్ రాహుల్ (26బీ 74 బంతుల్లో, 3 ఫోర్లు) కీలక పరుగులు చేశారు. జోస్ హేజిల్‌వుడ్ నాలుగు వికెట్లు, మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్, మిచెల్ మార్ష్ తలో రెండు వికెట్లు తీశారు.




# జాక్‌పాట్ కొట్టేదెవరో?

## నేడు, రేపు ఐపీఎల్ మెగా వేలం

ఐపీఎల్ మెగా వేలానికి వేళైంది. రెండు రోజులపాటు జరిగే వేలం ఆదివారం మొదలుకానుంది. సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా నేడు, రేపు వేలం జరగనుంది. స్టార్ ఆటగాళ్లు వేలంలోకి రావడంతో వారి కోసం ఫ్రాంచైజీలు పోటీపడటం ఖాయం. మరి, ఈ మెగా వేలంలో ఎవరికి జాక్‌పాట్ దక్కుతుందో చూడాలి. వేలంలో 204 బెర్త్‌లను భర్తీ చేయనున్నారు. వాటి కోసం 577 మంది ప్లేయర్లు బరిలో నిలిచారు. అందులో 366 మంది భారత ఆటగాళ్లు ఉండగా.. 208 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. ఓవర్సీస్ ఆటగాళ్ల కోసం 70 స్లాట్స్ కేటాయించారు. నేడు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు వేలం ప్రారంభంకానుంది. 577 మంది ఆటగాళ్లు 8 బేస్ ప్రైజ్ కేటగిరీల్లో పాల్గొంటారు. అత్యధిక కనీస ధర రూ. 2 కోట్ల కేటగిరీలో 81 మది ప్లేయర్లు అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఆ జాబితాలో రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్, షమీ, సిరాజ్ సహా స్టార్ ప్లేయర్లు ఉన్నారు. మరోవైపు, రూ.1.5 కోట్ల కేటగిరీలో 27 మంది, రూ.1.25 కోట్ల కేటగిరీలో 18 మంది, రూ. కోటీ కనీస ధర కేటగిరీలో 23 మంది, రూ. 75 లక్షల కేటగిరీలో 92 మంది, రూ. 50 లక్షల కేటగిరీలో 8 మంది, రూ. 40 లక్షల కేటగిరీలో 5 మంది నమోదు చేసుకున్నారు. అత్యధికంగా 320 మంది ప్లేయర్లు రూ. 30 లక్షల బేస్ ప్రైజ్ కేటగిరీలో వేలంలో పాల్గొననున్నారు. పంజాబ్ కింగ్స్ అత్యధిక పర్సు వాల్యూతో వేలంలోకి రానుంది. ఆ జట్టు వద్ద రూ. 110.5 కోట్లు ఉన్నాయి. కాబట్టి, వేలంలో ఆ జట్టు స్టార్ ప్లేయర్ల కోసం భారీ ధర బిడ్ వేయొచ్చు. ఆ తర్వాత బెంగళూరు వద్ద రూ.83 కోట్లు, ఢిల్లీ వద్ద రూ.73 కోట్లు ఉండగా.. గుజాత్, లక్నో చెరో రూ. 69 కోట్లతో వేలంలోకి వస్తున్నాయి. చెన్నయ్ వద్ద రూ. 55 కోట్లు, కోల్‌కతా వద్ద రూ. 51 కోట్లు ఉండగా.. హైదరాబాద్, ముంబై చెరో రూ.45 కోట్లతో వేలానికి సిద్ధమయ్యాయి. ఇక రాజస్థాన్ అతి తక్కువ పర్సు వాల్యూ రూ. 41 కోట్లతో ఆక్షన్‌లోకి రానుంది. ఐపీఎల్ చరిత్రలో మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ ప్లేయర్ రికార్డు మిచెల్ స్టార్క్ పేరిట ఉంది. ఈ ఆసిస్ పేసర్‌ను కోల్‌కతా గత వేలంలో రూ.24.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ వేలంలో స్టార్క్ రికార్డును ఎవరు బద్దలు కొడతారో చూడాలి. రిషబ్ పంత్, శ్రేయస్ అయ్యర్,కేఎల్ రాహుల్, మహ్మద్ షమీలపై భారీ అంచనాలు ఉన్నాయి. వీరి కోసం ఫ్రాంచైజీలు ఎగబడతాయనడంలో సందేహం అక్కర్లేదు. కోల్‌కతా వదిలివేయడంతో స్టార్క్ కూడా వేలంలో పాల్గొంటున్నాడు. ఇంగ్లాండ్ బ్యాటర్ బట్లర్ కూడా భారీ ధర పలకొచ్చు. అలాగే, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, సిరాజ్, హర్షల్ పటేల్‌లపై కూడా ఫ్రాంచైజీలు ఫోకస్ పెట్టాయి.




# ఆటగాళ్ల జాబితాలను సిద్ధం చేసుకున్న సన్‌రైజర్స్

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2025 మెగా వేలానికి రంగం సిద్ధమైంది. మరికొద్ది గంటల్లో సౌదీ అరేబియాలోని జడ్డా వేదికగా ఈ మెగా వేలానికి తెరలేవనుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ మెగా ఆక్షన్ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభం కానుంది. ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ టైమింగ్స్ క్లాష్ కాకుండా ఐపీఎల్ నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో పాల్గొనేందుకు మొత్తం 1574 మంది ఆటగాళ్లు రిజిస్టర్ చేసుకోగా.. భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) 574 మందిని షార్ట్ లిస్ట్ చేసింది. రిటెన్షన్ ప్రక్రియ అనంతరం పది ఫ్రాంచైజీల్లోని 204 స్థానాల కోసం ఈ 574 మంది ఆటగాళ్లు పోటీపడనున్నారు. ఇప్పటికే పది ఫ్రాంచైజీలు తమ వ్యూహాలను సిద్ధం చేసుకున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ సైతం తమ కోర్ టీమ్ తగ్గట్లుగా ఆటగాళ్లను ఎంచుకోవడంపై కన్నేసింది. వేలంలో టార్గెట్ చేయాల్సిన ఆటగాళ్ల జాబితాలను సిద్ధం చేసుకుంది. రిటెన్షన్ ప్రక్రియలో మొత్తం ఐదుగురి ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న ఆరెంజ్ ఆర్మీ వారి కోసం రూ. 75 కోట్లు ఖర్చు చేసింది. హెన్రీచ్ క్లాసెన్(రూ. 23 కోట్లు), ప్యాట్ కమిన్స్(రూ. 18 కోట్లు), రూ. అభిషేక్ శర్మ(రూ. 14 కోట్లు), ట్రావిస్ హెడ్(రూ. 14 కోట్లు), తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిని రూ. 6 కోట్లకు తీసుకుంది. ఐదుగురి ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకోవడంతో సన్‌రైజర్స్‌కు ఓ ఆర్‌టీఎమ్ ఆప్షన్ ఉంది. అయితే ఆ కార్డును అనామక ఆటగాళ్ల కోసమే ఉపయోగించాల్సి ఉంది. ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్ పర్స్‌లో రూ. 45 కోట్లు మాత్రమే ఉన్నాయి. ఈ డబ్బులతో గరిష్టంగా 20 మంది.. కనిష్టంగా 18 మంది ఆటగాళ్లను తీసుకోవాల్సి ఉంది. గత సీజన్ మినీ వేలం తరహాలోనే ఆరెంజ్ ఆర్మీ ఓనర్ కావ్య మారన్ ట్రేడ్ మార్క్ లిస్ట్‌ను తయారు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మిడిలార్డర్‌లో సత్తా చాటే బ్యాటర్లు కావాలి. ఆ స్లాట్‌ను దేవదత్ పడిక్కల్, ఇషాన్ కిషన్‌తో భర్తీ చేయాలనే లక్ష్యంతో ఆరెంజ్ ఆర్మీ ఉంది. ఈ ఇద్దరు చిక్కకపోతే.. అన్‌క్యాప్డ్ జాబితాలో అథర్వ టైడ్, నమన్ ధిర్, అభినవ్ మనోహర్‌లను తీసుకునే ప్రయత్నం చేయనుంది. అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డిలకు బ్యాకప్ ఆల్‌రౌండర్లుగా అబ్దుల్ సమద్‌తో పాటు సమీర్ రిజ్వీని టార్గెట్ చేయనుంది. ప్యాట్ కమిన్స్‌కు తోడుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్ వంటి భారత పేసర్లను సన్‌రైజర్స్ టార్గెట్ చేయనుంది. నటరాజన్, ఆవేశ్ ఖాన్‌ను తీసుకునేందుకు ప్రయత్నించనుంది. అయితే అర్ష్‌దీప్ సింగ్ వేలంలో చిక్కడం కష్టం. ఈ క్రమంలోనే షమీతో పాటు భువనేశ్వర్ కుమార్ కోసం సన్‌రైజర్స్ గట్టిగా ప్రయత్నించవచ్చు. స్పిన్ బౌలింగ్ ఆప్షన్‌లో బడ్జెట్ దృష్ట్యా సన్‌రైజర్స్ అకీల్ హెూస్సేన్, పియూష్ చావ్లా, వానిందు హసరంగాల కోసం బిడ్ వేయవచ్చు. చాహల్, అశ్విన్ తక్కువ ధరకు చిక్కడం కష్టం.

**సన్‌రైజర్స్ టార్గెట్ చేసే బ్యాటర్ల లిస్ట్..**

దేవదత్ పడిక్కల్(రూ. 2 కోట్ల కనీస ధర), ఇషాన్ కిషన్(రూ. 2 కోట్లు), నమన్ ధిర్(రూ. 30 లక్షలు), అథర్వ టైడ్(రూ. 30 లక్షలు), అబ్దుల్ సమద్(రూ. 30 లక్షలు).

# భారీ స్కోర్ దిశగా భారత్

## యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ అర్ధ సెంచరీలు

ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా పట్టు బిగించింది. 46 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ నిలకడగా ఆడుతూ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. భారత ఓపెనర్లు యశస్వి జైస్వాల్(193 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 90 బ్యాటింగ్), కేఎల్ రాహుల్(153 బంతుల్లో 4 ఫోర్లతో 62 బ్యాటింగ్) అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగారు.దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. 20 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత ఓపెనర్లు ఆసీస్ గడ్డపై 100 ప్లస్ రన్స్ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. భారత బ్యాటర్ల సాధికారిక బ్యాటింగ్‌తో ఆసీస్ బౌలర్లు తేలిపోయారు. పిచ్ కూడా మారడంతో ఆసీస్ బౌలర్లకు కష్టమైంది. ఓపికగా ఆడిన భారత ఓపెనర్లు ఎలాంటి తప్పిదం చేయకుండా పరుగులు రాబట్టారు. సమన్వయంతో బ్యాటింగ్ చేసి ఆసీస్ బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. ఈ ఓపెనింగ్ జోడీని విడదీసేందుకు ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ శతవిధాల ప్రయత్నించాడు. జట్టులో ఉన్న బౌలింగ్ ఆప్షన్స్ అన్నింటిని ఉపయోగించినా ఫలితం దక్కలేదు. చివరకు మార్నస్ లబుషేన్, ట్రావిస్ హెడ్‌తో కూడా బౌలింగ్ చేయించాడు. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 218 పరుగులకు చేరింది. మూడో రోజు ఆటలో టీమిండియా రెండు సెషన్లు ఆడినా.. ఆసీస్ ముందు భారీ లక్ష్యం నమోదవుతోంది. అంతకుముందు 67/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 51.2 ఓవర్లలో 104 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్లు మిచెల్ స్టార్క్(112 బంతుల్లో 2 ఫోర్లతో 26), అలెక్స్ క్యారీ(31 బంతుల్లో 3 ఫోర్లతో 21) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రెండో రోజు వేసిన ఫస్ట్ ఓవర్‌లోనే బుమ్రా.. అలెక్స్ క్యారీని పెవిలియన్ చేర్చి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఆ కాసేపటికే నాథన్ లయన్‌ను హర్షిత్ రాణా క్యాచ్ ఔట్ చేశాడు. మరోవైపు జిడ్డు బ్యాటింగ్‌తో మిచెల్ స్టార్క్ భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచాడు. అతన్ని హర్షిత్ రాణా అద్భుత బంతితో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి ఆసీస్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.భారత బౌలర్లలో బుమ్రా(5/30) ఐదు వికెట్లు తీయగా.. అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా(3/48) మూడు వికెట్లు.. మహమ్మద్ సిరాజ్(2/20) రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 49.4 ఓవర్లలో 150 పరుగులకు కుప్పకూలింది. నితీష్ కుమార్ రెడ్డి(59 బంతుల్లో 6 ఫోర్లతు, సిక్స్‌తో 41), రిషభ్ పంత్(78 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 37), కేఎల్ రాహుల్(74 బంతుల్లో 3 ఫోర్లతో 26) టాప్ స్కోరర్లుగా నిలిచారు.



వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


# నటనలో అర్ధశతాబ్దం పూర్తి చేసుకున్న మోహన్‌బాబు



తొలినాళ్లలో ఒక్కపూట భోజనం కరువే అని భావోద్వేగం మంచు మోహన్‌బాబు నటనా ప్రయాణంలో 50వ వసంతంలోకి అడుగు పెట్టారు. 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పురస్కరించుకుని వచ్చే ఏడాది నవంబరు 22 వరకూ ప్రతినెలా ఓ వేడుకని నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. అందులో మోహన్‌బాబు మాట్లాడుతూ భావోద్వేగంగా మాట్లాడారు. 'నా తల్లిదండ్రులు ఆశీస్సులు, నటనలో నాకు జన్మనిచ్చిన దాసరి నారాయణరావుగారి దీవెనలు నాపై ఎప్పుడూ ఉంటాయి. సీనియర్ ఎన్టీఆర్, ఏయన్నార్, కృష్ణ, శోభన్‌బాబు ఎప్పుడూ నన్ను వారి సొంత తమ్ముడిలా భావించారు. అన్నిటికంటే ముఖ్యంగా అభిమానుల ప్రేమాభిమానాలే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి. 1975 మార్చి వరకు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను. భోజనం కూడా దొరక్క ఎన్నో రోజులు ఇబ్బందులు పడ్డాను. నేడు మీ అందరితో (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) కలిసి భోజనం చేయాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయమని విష్ణుని అడిగాను. 'మా' అధ్యక్షుడిగా విష్ణు ఎలా పనిచేస్తున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నాను. 'మా' బిల్డింగ్ ఆలస్యం అవుతుందేమో కానీ విష్ణు చెప్పిన మాటను కచ్చితంగా నెరవేరుస్తాడు. దేశమే గర్వించదగ్గ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు' అన్నారు. కులం కూడు పెట్టదని పెద్దలు చెబుతారు. నా కులం వాళ్లే నా సినిమా చూడమంటే ఒక్కడు చూడడు. నాకు అందరూ సమానమే. కులమతాలతో సంబంధం లేదు. అన్ని కులాలు ఒక్కటే. అందరూ నన్ను ఆశీర్వదించాలి. ఎన్నో మంచి పనులు చేశాను. వాటిని వేదికలపై చెప్పడం నాకు నచ్చదు. చనిపోయిన నటుడి భార్యకు ఉద్యోగం ఇప్పించాను. వాళ్ల పిల్లల్ని చదివించాను. ఆ పిల్లలు కూడా హీరోలు అయ్యారని విని సంతోషించాను. ఎంతో మంది పిల్లల్ని నేను చదివించాను. ఇలాంటి మంచి పనులు ఎప్పుడూ చేస్తూనే ఉంటాను. నా సినిమాల్లోనూ ఎంతోమందికి అవకాశాలు కల్పించాను. ఎవరికైనా చదువు విషయంలో ఇబ్బందులు ఉంటే నా యూనివర్సిటీ ఉందని మర్చిపోకండి' అన్నారు. ఇక కన్నప్ప చిత్రం గురించి చెబుతూ ఇది విష్ణు కెరీర్‌లో మైలు రాయి కావాలని కోరుకుంటున్నా' అన్నారు.



## దేవియాని శర్మ.. బికినీలో హై గ్లామర్ కిక్

టాలీవుడ్‌లో తన అందం, అభినయంతో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నటి దేవియాని శర్మ. అమ్మడు లేటెస్ట్ గా తన గ్లామరస్ ఫొటోషూట్‌తో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. "రూల్ బుక్ ప్రకారం నడవను!" అనే క్యాప్షన్‌తో ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ ఫోటో నెటిజన్లను విపరీతంగా ఆకర్షిస్తోంది. బ్లాక్ క్రాప్ టాప్, బికినీ డ్రెస్‌లో తన ఘాటైన లుక్‌ను హైలైట్ చేసింది, ఈ స్టిల్ లో దేవియాని ఆహ్లాదకరమైన ఎక్స్‌ప్రెషన్స్‌తో అదరగొట్టింది. సన్‌గ్లాసెస్ వేసుకుని స్టైలిష్‌గా ఇచ్చిన ఈ పోజులు అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సోషల్ మీడియాలో దేవియాని ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ తన ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌తో ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తోంది. ఆ మధ్య వైట్ సారి, ఎథ్నిక్ వేర్‌లో ఒక విధంగా మెరిసిపోయిన దేవియాని, ఇప్పుడు ఇలా మోడ్రన్ అవతార్‌లో అందాలతో కొత్త తరహా స్టైల్ చూపించింది. ఈ ఫోటో షేర్ చేసిన కొద్దిసేపటికే లైకులు, కామెంట్ల వర్షం కురుస్తుండగా, స్టన్నింగ్ లుక్, సూపర్ గ్లామర్ షో అంటూ నెటిజన్లు ఆమెపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. దేవియాని కెరీర్ విషయానికి వస్తే, తన సినీ ప్రయాణాన్ని నవీన్ చంద్ర సరసన 'భానుమతి రామకృష్ణ' మూవీతో ప్రారంభించి, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ తరువాత 'రొమాంటిక్' చిత్రంలో కనిపించి యూత్‌ని ఆకట్టుకుంది. తాజాగా 'సైతాన్', 'సేవ్ ది టైగర్స్' వంటి వెబ్‌సిరీస్‌లతో కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ రెండు సిరీస్‌లు ఆమెకు కొత్త అభిమానులను తెచ్చిపెట్టాయి.



## నా బ్యూటీ సీక్రెట్ ఇదే!

బాలీవుడ్ భామ దీపికా పదుకొణె అమ్మదనాన్ని ఎంజాయ్ చేస్తున్నది. తన గారాలపట్టి దువాతో కాలమే తెలియడం లేదని చెబుతున్నది. గర్భం ధరించినప్పటి నుంచి మీడియాకు దూరంగా ఉంటున్న దీపిక.. సామాజిక మాధ్యమాల్లోకి తరచూ తొంగిచూస్తున్నది. తన అప్‌డేట్స్ అన్నీ ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటున్నది. 'తల్లి అయిన తర్వాత మీ సౌందర్యాన్ని ఎలా కాపాడుకుంటున్నారు' అని కొందరు నెటిజన్లు వేసిన ప్రశ్నకు దీపిక ఫన్నీ జవాబు చెప్పింది. ఒక వ్యక్తి నీళ్లు ముఖంపై చల్లుకున్న వీడియోను షేర్ చేస్తూ.. ఇదే నా స్కిన్ కేర్ బ్యూటీ సీక్రెట్ అంటూ కామెంట్ చేసింది. ఈ పోస్టు సరదా కొద్దీ చేసిందో, తను అదే పాటిస్తున్నదో తెలియక రకరకాల కామెంట్లు చేస్తున్నారు నెటిజన్లు.

## ఫిలింఫేర్ డిజిటల్ కవర్‌పై పూజా హెగ్డే

పూజా హెగ్డే, తన సినిమాలు ఎప్పుడూ బాగా ఆడకపోయినా, తన స్టైల్ విషయానికి వస్తే ఎప్పుడూ తగ్గదు. ఫిలింఫేర్ మ్యాగజైన్ పేజీలలో, పూజా హెగ్డే ఫ్యాషన్ యొక్క ప్రయాణంలో మనల్ని నిజంగా ఆకర్షించింది. ఆమె కవర్‌పై అందమైన నీలి రంగు దుస్తులు ధరించి, గాంభీర్యం మరియు విశ్వాసాన్ని చూపడంతో కథ ప్రారంభమవుతుంది.

కదులుతున్నప్పుడు, ఆమె అద్భుతమైన చైన్డ్ హాల్టర్ నెక్ డ్రెస్‌లో మెరుస్తూ, కథకు గ్లామర్ జోడించింది. అధునాతనత, గ్లామర్ మరియు సృజనాత్మకతను కలపగల పూజా హెగ్డే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఎటువంటి సందేహం లేకుండా, ఆమె ప్రతి చిత్రంలో అపురూపంగా కనిపిస్తుంది, ఫిల్మ్‌ఫేర్ యొక్క సజీవ పేజీలలో తన విభిన్న శైలిని సంగ్రహిస్తుంది.

